

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ,
మహబూబాబాద్, జయశంకర్
భూపాలపల్లి, ములుగు

సోమవారం | 1 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 18


# గ్రీన్ సిగ్నల్

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 31:** ఏడాదిన్నరగా ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల సంగ్రామానికి ముందడుగు పడింది. స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ కేబినేట్ ఆమోదం తెలుపడంతో పాటు సెప్టెంబర్ లోపు ఎన్నికలు నిర్వహించాలని **మిగతా 2లో..**

**మొదలైన ఆశావహుల యత్నాలు**

**రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేత్త పై ఉత్కంఠ**

**సెప్టెంబర్‌లోగా ఎన్నికలు**


**ఈసీకి లేఖ రాసిన ప్రభుత్వం**

**కసరత్తు చేస్తున్న యంత్రాంగం**











## నెమ్మదిగా తగ్గుతున్న గోదావరి




**వరంగల్ కమిషనరేట్ పరిధిలో**
**కొలువుదీరిన 6683 గణేష్ విగ్రహాలు**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**







# గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి..

నిర్ణయం తీసుకుంది. మంత్రి వర్గ తాజా నిర్ణయం తో పల్లె రాజకీయం ఒక్కసారిగా వేడెక్కుతుంది. స్థానిక బరిలో నిలిచేందుకు ఆసక్తి కనబరుస్తున్న ఆశావహుల్లో జోష్ కనిపిస్తుంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునే యత్నాలను వారు ముమ్మరం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్ణహించడంతో పాటు ఇప్పటి వరకు ఉన్న రిజర్వేషన్ల పై ఉన్న పరిమితి సైతం ఎత్తి వేస్తామని నిర్ణయించడం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పంచాయతీ రాజ్ చట్టం సవరించి ప్రత్యేక జీవో ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను తామిచ్చిన మాట ప్రకారం అమలు చేస్తామని నిర్ణయించడం ప్రాధాన్యత నెలకొంది. ఇదిలా ఉండగా ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ప్రభుత్వం లేఖ రాసింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినేట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. స్థానిక రిజర్వేషన్ లలో పరిమితి ఎత్తి వేయాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్ర ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామని అధికార యంత్రాంగం ఇప్పటికే ప్రకటించింది.అవసరమైన కసరత్తు పూర్తి చేసింది. ఈ క్రమంలో ఎప్పుడైనా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

**పోరు కు సై...** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతుండడంతో పల్లె రాజకీయం ఒక్క సారిగా వేడెక్కుతుంది. పోరుకు సై అంటున్నారు. స్థానిక ఎన్నికలు నిర్వహించడంతో పాటు ఇప్పటి వరకు ఉన్న రిజర్వేషన్ల పై ఉన్న పరిమితి సైతం ఎత్తి వేస్తామని మంత్రి వర్గం నిర్ణయించడంతో ప్రసుత్తం ఉన్న రిజర్వేషన్లు మారనున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో జెడ్పిటీసీ, ఎంపీటిసి మొదలుకొని సర్పంచ్, వార్డు మెంబర్ వరకు ఎలాంటి రిజర్వేషన్ వస్తుందనే దానిపై రాజకీయ పార్టీలతో పాటు ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. అయితే పంచాయతీ పాలకవ ర్గాల గడువు ముగిసి దాదాపు ఏడాదిన్నర కావస్తుండగా , జెడ్పి, మండల పరిషత్ పాలక వర్గాల గడువు ముగిసి ఏడాది దాటింది. ప్రస్తుతం వీటిలో ప్రత్యేకాధికారుల పాలన సాగుతుంది. అయితే పల్లె ఎన్నికలపై రాజకీయ పార్టీలతో పాటు అవావహులు గంపెడాశతో ఎదరు చూస్తున్నారు. ఈ మేరకు వారి నిరీక్షణకు తెర దించేలా సెప్టెంబర్ లోపే ఎన్నికలు నిర్వహిస్తామంటూ మంత్రి వర్గం నిర్ణయించింది. దీంతో ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నాలపై దృష్టి పెంచారు. పోటీకి సన్నద్ధమవుతున్న వారు రిజర్వేషన్ తమకే అనుకూలంగా వస్తుందనే భావనతో ముందుకు సాగనున్నారు. ఇప్పటి వరకు పట్టించుకోని వారిని సైతం అప్యాయంగా పలుకరిస్తూ మోగా క్షేమాలు తెలుసుకుం టున్నారు. తమను గెలిపిస్తే గ్రామానికి అవసరమైన పనులన్ని చేసి పెడుతామనే నమ్మకం కల్పించేలా ప్రయత్నాలు ప్రారంభించారు.

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

## టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల ఆగస్టు 31 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో యువజన సంఘాలు, స్థానికులు, కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడి సన్నిధిలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు పెద్దమడూర్, ధారావత్ తండా, ధర్మగడ్డ తండా, సీతారాంపురం, కామారెడ్డిగూడెం గ్రామాలలో పర్యటించి గణనాథులను దర్శించుకున్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ విఘ్నాలను తొలగించి సకల శుభాలను జ్ఞానాన్ని విజయాన్ని అందించాలని వేడుకున్నానన్నారు. విఘ్నేశ్వరుడు విజ్ఞానానికి విజయానికి ప్రతీక అని మన సమాజంలో ఐక్యత అభివృద్ధి శాంతి కోసం గణపతి కృప అందరికీ లభించాలని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ మండపాల నిర్వహకులతో కాసేపు ముచ్చటించి వారి సమస్యలు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జనాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జీలు స్థానికులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాజీ మండల అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ ఎండి గులాం రసూల్ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండుకృష్ణ రుద్రోజు భాస్కరాచారి మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న నాయకులు రామ్ చంద్రు నాయక్ ఓడపల్లి రవి బోనగిరి యాకస్వామి



రెడ్డిరాజుల రమేష్ దావెర అనిల్ దౌపాటి రవి జక్కుల గంగరాజు మాజీ ఎంపీటీసీ ఎండి జాకీర్ హుస్సేన్ దుద్దుల పరుశురాములు బోనగిరి నరసింహులు పోతిరెడ్డి లీనారెడ్డి బానోతు మహేందర్ గుగులోతు రాజేందర్ నరేందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య ఒడపల్లి పుల్లయ్య వంగ దశరథ తోటకూరి వెంకన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ దౌపాటి నరసింహులు సోషల్ మీడియా నాయకులు అశోక్ ప్రదీప్ సాత్విక్ మండపాల నిర్వహకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





# గాంధీ చౌక్ ఆర్ఆర్ యూత్ సభ్యుల మహా అన్నప్రసాద వితరణ

శాయంపేట, ఆగస్టు 31, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఆర్ ఆర్ యూత్ సభ్యులచే ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బూర రమాదేవి కుమారస్వామి దంపతుల చే మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ముందుగా మహాగణపతికి అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఆర్ఆర్ యూత్ సభ్యులు సంయుక్తంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొని గణపతి ఆశీస్సులు మెండుగా గ్రామ ప్రజలపై ఉండాలని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాలకంటే అన్న దానం






మహాధానం గా భావించి ప్రతి భక్తుడు అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని అన్నారు. ప్రతి వ్యక్తిలో దయాగుణం, దానగుణం,దాతృత్వం, కృతజ్ఞత భావం, మంచితనము, నిజాయితీ, ఎదుటివారి మనసుని గాయపరచకుండా ప్రతి ఒక్క వ్యక్తికి మంచి లక్షణాలు ఉండాలని అప్పుడే సమాజం, దేశం అభివృద్ధి చెందితుందని అన్నారు.సమాజ హితం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మహాగణపతి వద్ద మూడు కేజీల లడ్డును ఏర్పాటు చేసామని దానిని లక్కీ డ్రా ద్వారా ఎవరైనా దక్కించుకోవచ్చని తెలిపారు. లక్కీ డ్రా లో పాల్గొనేవారు 51 రూపాయలు చెల్లించి రసీదు పొంది డ్రాలో పాల్గొనాలని ఆర్ఆర్ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ కమిటీ సభ్యులు బాసని అఖిల్, పరిమళ నోములేశ్వర్, వడ్డే పల్లి శ్రీనివాస్, కూతాటి రీనాకర్, సామల నాగరాజు, మోరె సందీప్, చిందం సాయి, దుంపల శ్రీధర్ రెడ్డి, అఖిల్, బాసని వినయ్, మెండు నితిన్, గోరంట్ల ప్రశాంత్, కమిటీ సభ్యులు, అన్న నవోదయ పాఠశాల విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## జెడి విజయభాస్కర్ కు

# ఆత్మీయ సన్మాన కార్యక్రమం

హసన్పర్తి, ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య). హనుమకొండ పశుసంవర్ధక శాఖలో డిడి గా పనిచేస్తున్న కలకోట్ల విజయభాస్కర్ కు పెద్దపల్లి జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి లభించింది ఈ సందర్భంగా ఆదివారం పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో తోటి సిబ్బంది కలిసి మండల అభివృద్ధి అధికారి సిద్ధి ఆంజనేయులు అధ్యక్షతన ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జె వి ఓ ప్రధాన కార్యదర్శులు డాక్టర్ అజ్మీర శ్రీరామ్ మూటం సుదర్శన్ సంయుక్త కార్యదర్శి పోగుల వేణులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సిద్ధి ఆంజనేయులు మాట్లాడుతూ.. పశు సంవర్తక అధికారిగా కలకోట్ల విజయభాస్కర్ పరకాలకు చేసిన సేవలు స్లాగనీయమని అన్నారు. పరకాల మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. ప్రతి ప్రభుత్వ అధికారికి పదోన్నతులు, పదవీ విరమణలు సహజమని అన్నారు. ఎక్కడ పనిచేసిన ఆ ప్రాంత ప్రజల మన్నలను చురగుణాలని కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది శాలువా జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, ఐకెపి ఏపీఓ, పి ఆర్ ఏ లు, పంచాయతీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో జనసేన కార్యకర్త మృతి



కమలాపూర్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య : హాసన్ పర్తి మండలం పెంబర్తి శివారు ఏకశిలా స్కూల్ వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త మహమ్మద్ జియావుద్దీన్ మృతి చెందాడు. జియావుద్దీన్ మండల కేంద్రంలోని లహరి ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ లో డిజైనర్ గా పనిచేస్తున్నాడు. పని నిమిత్తం హనుమకొండకు వెళ్లి తన యజమాని రాజుతో కలిసి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. గాయాలైన రాజును వరంగల్ ఎంజిఎంకు తరలించారు.మృతి చెందిన జియావుద్దీన్ జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్తగా వ్యవహరిస్తున్నాడు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కున కోల్పోయిన కుటుంబ సభ్యుల రోదనలతో మర్రిపల్లిగూడెం విషాదంలో నెలకొంది.మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు,తల్లి వున్నారు.

# గుండ్లగడ్డ కిష్టబావి గణపతిఆలయం లో మహా అన్నప్రసాదం



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 31, మేజర్ న్యూస్ : జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద ఏర్పాటు చేసిన గణపతి ఆలయం వద్ద ఆదివారం మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం చేయడం జరిగింది. కార్యక్రమంలో అన్నదాతలు ఉప్పుగల్ల రవీందర్ రౌజని దంపతులు, గట్టు దామోదర్ వీణ దంపతులు, నాంపల్లి శ్రీనివాస్ స్వరూప దంపతుల తో పాటు గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కరుణ గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవా కమిటీ కార్యకర్తలు త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, దుబాయ్ శీను, గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్. లింగమూర్తి , సంతోష్, శంకర్ ప్రసాద్, బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , అనిల్, కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



నల్లబెల్లి ,ఆగస్టు 31, మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సారథ్యంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అలాగే రంగాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా బండారి రమేష్, వర్క్ ప్రెసిడెంట్ దూలపల్లి రవీందర్ రావు , ప్రధాన కార్యదర్శిగా రాపర్తి మల్లయ్య, కోశాధికారి పాటీ దేవేందర్ ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ ప్రెసిడెంట్ సిద్దిరి తిరుపతిరావు, నల్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల్ అశోక్ ,ఇస్తారు శేఖర్, మండల మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు ,మాజీ మండల కార్యదర్శి చార్ల శివారెడ్డి ,మండల ఉపాధ్యక్షులు పూల్ సింగ్, ఎస్ టీఎల్ మండల అధ్యక్షులు బౌసింగ్ నాయకులు విఎన్జిసి చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికీ సహజమే

### జైలర్ మల్లెల శ్రీనివాసరావు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 31,మేజర్ న్యూస్ (సూర్య): పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని మహబూబాబాద్ సబ్ జైల్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సబ్ జైల్లో విధులు నిర్వర్తిస్తున్న అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ అడిగొప్పుల సదానిరంజన్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ జైలర్ పట్టేం భిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో జైలర్ మల్లెల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా శ్రీనివాసరావు మాట్లాడుతూ వృత్తిని గౌరవిస్తూ క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన సమాజంలో మనల్ని ఉన్నతస్థాయిలో నిలబెడుతుందని అన్నారు. గత మూడున్నర దశాబ్దాలుగా జైలుకు ఎనలేని సేవలందించిన ఘనత సదానిరంజన్ దని ప్రశంసించారు. వృత్తిపట్ల అంకితభావం, సేవానిరతితో వారు నిర్వర్తించిన విధులు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వారి శేషజీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.అనంతరం జైలు సిబ్బంది పదవీ విరమణ చేస్తున్న సదానిరంజన్ కు బొకే, శాలువా, జ్ఞాపికలతో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరమ్ సభ్యులు శంతన్ రామరాజు, హెడ్ వార్డర్ సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, విజయ్ కుమార్, వెంకన్నసిద్ధు,చీర వెంకన్న, నాగరాజు, వీరన్న, మురళి, పోషిని జనార్దన్, పాషా, పుప్పాల రాజు, కుమారస్వామి, స్వరూప, మెరుగు శ్రీనివాస్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే కుట్రను మానుకోవాలి

### లంబాడి హక్కుల పోరాట సమితి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు జాటోత్ బాలు నాయక్

తొర్రూర్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ (సూర్య) : లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే కుట్రను మానుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జాటోత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం పత్రిక ప్రకటనలు ఆయన మాట్లాడుతూతెలంగాణలో ఎస్టీ జాబితా నుండి లంబాడి. బంజారా. సుగాలి కులాలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ స్వయం బాబురావు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఎస్టీ కులాల మీద కుట్రలు మానుకోవాలని బాలు నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట విభజన తర్వాత లంబాడి. సుగాలి. బంజారా వర్గాలకు ఎస్టీ జాబితాలో కొనసాగించవలసిన అవసరం లేదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల రాజకీయ అవకాశవాదం కోసం పిటిషన్ వేశారని వారు అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాల కూడా భారతదేశంలో అంతర్భాగ రాష్ట్రాలేనని కనీస అవగాహన లేని నాయకులు సోయం బాబురావు తెల్లం వెంకటరావు అని వారు పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటికీ నుంచి అదేవిధంగా రాజ్యాంగం అమల వచ్చిన 1950లో నుంచి ఆదివాసులు ఎస్టీ జాబితాలో కొనసాగుతూ ఆనాడు దాదాపు 20 సంవత్సరాలు తర్వాత ఎస్టీ జాబితాలో చేర్చబడ్డారు లంబాడీల వల్ల



హక్కులు కోల్పోయాం అని చెప్పడం వారి దివాలా కోరుదనానికి నిదర్శనం అన్నారు. జీవో 3 ఏజెన్సీలో ఏరియాలో 100% ఏజెన్సీలకే ఉద్యోగాలు కల్పించే జీవో. మూడు సుప్రీంకోర్టు కొట్టివేస్తే ఎన్నడూ కూడా ఈ ఆదివాసి ఎమ్మెల్యేలు పోరాడింది లేదన్నారు జీవో 3 పునర్దించాలని రాష్ట ప్రభుత్వానికి కానీ అటు కేంద్ర ప్రభుత్వానికి కానీ అటు సుప్రీంకోర్టులను గాని ఆశ్రమించింది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఓటు వేసి 45 అసెంబ్లీలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కారకులైన లంబాడీలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలని కుట్రాలను కొంతమంది స్వార్థపరులు కుట్రపూర్తిగా వివరిస్తున్నారని ఆయన అభివర్ణించారు. అటువంటి వారిపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో లంబాడి బంజారా లు కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జెండా పండుగ

### కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్




హనుమకొండ, ఆగస్టు 31, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి ల ఆదేశాల మేరకు ప్రతినెల చివరి ఆదివారం రోజున జెండా ఆవిష్కరించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఇందులో బాగంగా ఆదివారం రోజున హనుమకొండ బాలసముద్రం నందు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు నెట్టే బాలరాజు, జిల్లెల కృష్ణమూర్తి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ ఇన్స్పెక్టర్ పల్లపు యాదగిరి, హనుమకొండ రాజేందర్ ఎక్స్ కార్పొరేటర్ సోమయ్య, చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, గుండబోయిన సాంబయ్య, భరత్ యాదవ్ బొచ్చు అనిల్, తాటికొండ ప్రసాద్, బొచ్చు రాజు కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న దామెర ఎస్ఐ కొంక అశోక్

దామెర:సూర్య(మేజర్ న్యూస్)ఈరోజు సాయంత్రం దామెర ఎస్ఐ కొంక అశోక్ పెట్రోలింగ్ చేస్తుండగా దామెర గ్రామ శివాలయం సమీపంలో ల్యాదెల్ల నుండి హనుమకొండ వైపు వెళ్తున్న టూవీలర్ వ్యక్తికి కోతి అడ్డు రావడంతో బైక్ స్కిడ్ అయి కిందపడడం తో తలకి తగిలిన గాయాల వల్ల రక్త స్రావం జరగడంతో అది గమనించిన దామెర ఎస్ఐ అశోక్ అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో పోలీసు వాహనంలో గాయాలైన వ్యక్తిని ఆరెపెల్లి వరకు తీసుకొని వెళ్లి అక్కడికి 108 వాహనం రావటం ద్వారా అందులో వరంగల్ ఎం జి ఎం కి తరలించారు.గాయాల పాలైన వ్యక్తి వివరాలు తెలుసుకోగా పోచారం గ్రామం మనోహర్ గా తెలియడం జరిగినది. దామెర ఎస్ ఐ మానవత్వంతో చేసిన పనిని చూసిన గ్రామ ప్రజలు,వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.







# చౌకబారు వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి

### భాజపా జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య

### మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

రేగొండ, ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య): దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై చౌకబారు వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపెల్లి పాపయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రేగొండ మండల కేంద్రంలో భాజపా మండలాధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి నిశిధర్ రెడ్డి, పాపయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ తల్లిని దూషించడం కేవలం వ్యక్తిగత అవమానం కాదు, దేశంలోని ప్రతి తల్లిని కించపరచడమేనని, ఇది మహిళల గౌరవాన్ని తక్కువ చేసిన ఘోరమైన చర్య అని, రాజకీయంగా మోడీని ఎదుర్కోలేక రాహుల్ గాంధీ చౌకబారు వ్యాఖ్యలకు చేసే స్థాయికి దిగజారడం దురదృష్టకరమని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వెంటనే దేశ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలోని మహిళలు ఆయనను ఎక్కడా తిరగనివ్వరని హెచ్చరించారు. రాహుల్ క్షమాపణ చెప్పే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శులు తాటికంటి రవికిరణ్, పెండ్యాల రాజు, జిల్లా ఐటీ సెల్ నాయకులు సూదటి వేణు, శాయంపేట మండల అధ్యక్షుడు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు దయ్యాల కిరణ్, తూర్పాటి మల్లేష్, నాయకులు సత్తెనపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు సర్వు కుమార్, శివకృష్ణ, గుర్రాల రఘు, కార్యదర్శి మొగుళ్ల నరహరి, బీజేవైఎం నాయకులు గుర్రం రమేష్, గుండెకారి గణేష్, బూత్ అధ్యక్షులు చల్లా విక్రమ్, నేరెళ్ల శంకర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా పాలనలో అధికారులదే రాజ్యం

## ప్రజా పాలనను పక్కదారి పట్టిస్తున్న అధికారులు

## ఎమ్మెల్యేల ఆకాంక్షకు మచ్చ తెస్తున్న వైనం



తొర్రూర్ డివిజన్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజా పాలనలో అధికారులే రాజ్యమేలుతున్నారని స్థానిక ప్రజలు బావాటంగా చర్చించుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేల ఆకాంక్షలను తుంగలో తొక్కుతూ, ప్రభుత్వానికి తలవొంపులు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే రెవిన్యూ కార్యాలయాల్లో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేల దృష్టికి తీసుకువెళ్తే అన్యాయం చేసే అధికారులే, తప్పుడు సమాచారాన్ని ప్రజా ప్రతినిధులకు అందిస్తున్నారని స్థానికులు చెప్పుకొస్తున్నారు. అధికారులు మాత్రం 'కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా' వ్యవహరించడం విశేషం. గ్రామాలలో ఉన్న ప్రజలకు ఏదైనా సమస్య వస్తే స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పోలీస్ రెవిన్యూ పరంగా, స్థానిక ప్రజలు సతమతమవుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని ప్రభుత్వ అధికారులు 'ఎక్కిందే గుర్రం మీము ఏలిందే రాజ్యం' అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి తప్పిదం చేస్తున్న అధికారులపై సరైన పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణమని ప్రజలు భావిస్తున్నారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఇలాంటి అంశాలు ఎమ్మెల్యేల దృష్టికి తీసుకుపోవాలంటే సరైన నాయకులు లేకపోవడం వ్యక్తిగతంగా వెళ్తే వ్యక్తిగత అనుచరుడు గ్రామాలలో ఉన్న కొంతమంది వ్యక్తులను వారి ఆధీనంలో పెట్టుకొని, న్యాయాన్ని కూడా అంగట్లో సరుకు లాగా అమ్మేస్తున్నారని స్థానికులు నివ్వరపోతున్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు జిల్లా పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు ఈ అంశంపై లోతైన విచారణ చేపట్టి ప్రజా సమస్యలను తొలగించాలని పేర్కొంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఆకాంక్షైన ప్రజాపాలనను అందించాలని కోరుతున్నారు.

# ప్రధానమంత్రికి రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలి

## చిట్యాల లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

చిట్యాల, ఆగస్టు 31 మేజర్ న్యూస్: కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ ను ఆదివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేసినట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్న ఆదరణ తట్టుకోలేక మోడీ తల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాహుల్ గాంధి వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. ఇష్టానుసరం మాట్లాడితే గతంలో సుప్రీం కోర్టు మందలించినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. రాహుల్ గాంధీ చేసిన వాక్యాలను సహించేది లేదని క్షమాపణ చెప్పే వరకు రాహుల్ గాంధీ నివాసం ముట్టడి బిజెపి నాయకులు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మైదం



శ్రీకాంత్, రావుల రాకేష్, తీగల జగ్గయ్య, చెక్క నర్సయ్య, గుండ సురేష్, గజనాల రవీందర్, సాద సదానందం, చింతల రాజేందర్, అనుప మహేష్, సారంగపాణి, రమేష్, తీగల వంశీ, కేంసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎరుకల స్వీయ గౌరవ పోరాట జెండా ఆవిష్కరణ



## జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్

టేకుమట్ల ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య :ఆగస్టు 31 క్రిమినల్ ట్రైబల్ యాక్ట్ ఎత్తివేసిన దినంగా పురస్కరించుకొని ఆదివాసి, ఎరుకల స్వీయ గౌరవ పోరాట జెండాను ఆవిష్కరించారు. ఆదివారం మండలంలోని వెలిశాల గ్రామంలో టేకుమట్ల మండల ఏకలవ్య ఎరుకల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కేతిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు వలిగి ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు దేవరాయి సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ అధ్యక్షులు ప్రభాకర్ ఎరుకల పోరాట సమితి జెండాను ఆవిష్కరించారు. వలిగి ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న, ఆదివాసి,ఎరుకల జాతి 73 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న నేటి వరకు మన జాతి అభివృద్ధి చెందలేదు అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా దొరల పాలనలో అణిచివేతకు గురైన మనము పోరాటాన్ని ఉధృతం చేయక తప్పదని కుల సంఘాలకు పిలుపునిచ్చారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఎరుకల జాతి కుటుంబంలో ఏ ఒక్కరికి గుంట భూమిలేని పరిస్థితి దాపురించిందన్నారు. నేటితరము విద్యావంతులైన మీరు ఇప్పటికైనా మేల్కొని సంఘంగా ఏర్పడి మనకు రావాల్సిన ప్రతి సంక్షేమ పథకాల కోసం ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నించి కొట్లాడి మనకు రావలసిన ఉద్యోగాలను, రుణాలను, 3 ఎకరాల భూమిని, ఇందిరమ్మ ఇండ్ల లాంటి సంక్షేమ పథకాలలో మన వాటా కోసం పోరాడాలని సంఘానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రేవల్లి సదయ్య, జిల్లా అధ్యక్షులు కేతి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేవెల్లి రాజేందర్, మండల ఉపాధ్యక్షులు మానుపాటి రవి, కోశాధికారి దుగ్యాల సారయ్య, కార్యదర్శి దుగ్యాల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి దుగ్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రాష్ట్ర కార్యదర్శిగా జన్ను సుమన్ నియామకం



దామెర సూర్య(మేజర్ న్యూస్) దళిత బందు రాష్ట్ర అద్యక్షులు కొగిల మహేశ్ ఆద్వర్యంలో నూతన రాష్ట్ర కార్య వర్గ సమావేశౌ హన్మకొండలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా దళిత బందురాష్ట్ర కార్యదర్శి గా జన్ను సుమన్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జన్ను సుమన్ మాట్లాడుతూ ఈ నియమానికి సహకరించిన రాష్ట్ర దళిత బందు అద్యక్షులు కొగిల మహేష్ మరియు మిగత కార్యవర్గ సభ్యులు అందరికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ఆర్టీసీ బస్సు బైక్ డి యువకుడికి తీవ్ర గాయాలు



జఫర్ గడ్, ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల కేంద్రంలో ఆర్టీసీ అద్దె బస్సు, బైక్ ఢీకొనగా యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి, మండల కేంద్రానికి సంబంధించిన బల్లెపు నరేష్(35) యువకుడు తన వ్యవసాయ బవి వద్ద పనులు ముగించుకుని జఫర్గడ్ కు వస్తుండగా స్టేషన్ఘన్పూర్ నుండి హిమ్మత్ నగర్ వెళ్లే ఆర్టీసీ అద్దె బస్ హిమ్మత్ నగర్ వెళుతుండగా వడ్డే గూడెం క్రాస్ వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో యువకుడికి కాలుకు తలకు తీవ్ర గాయాలయ్యాయి సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని గాయపడిన యువకుడిని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అందించి చికిత్స నిమిత్తం వరంగల్ గార్డియన్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సెప్టెంబర్ 13న జాతీయ బృంద గీతాల పోటీలు



హసన్పర్తి, ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య): భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13న బృందగీతాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి సుధీర్ కుమార్ తెలిపారు. బివిపి జిల్లా స్థాయి సమావేశం ఆదివారం హనంకొండ కెఎల్ఎన్ రెడ్డి కాలనీలోని డేఫిడల్ హైస్కూల్లో జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. బీవీపీ రాష్ట్ర శాఖ ఆదేశాలను సారం విద్యార్థులకు జాతీయ బృంద గీతాల పోటీలను నిర్వహించి బహుమతుల అందజేయనున్నట్లు పేర్కొన్నారు.హనంకొండలోని సామ జగన్మోహన్ హాల్లో నిర్వహించనున్న ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కార్యదర్శి కే సత్యనారాయణ కోరారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను కన్వీనర్ కమలా మనోహర్ 9440604347, 9866660374 నంబర్లకు కు పంపాలన్నారు. ఈ సమావేశంలో జైపాల్ రెడ్డి, బి.వెంకట్ రెడ్డి, చంచల అగర్వాల్, సంతోష్ రెడ్డి రామారావు, అజితారాణి, వివేకానంద ప్రసాద్, ఎం.దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా లేక రైతులు గోస.. చేతకాని
# కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి



### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి
### రైతుల ఇబ్బందులపై రేగొండలో బీఆర్ఎస్ పార్టీ ధర్నా

రేగొండ, ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య): యూరియా లేక రైతులు గోస పడుతున్నారని, ఈ పరిస్థితికి కారణం అయిన చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి తీవ్రంగా డిమాండ్ చేశారు. రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఆదివారం మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు వేసి పంటలు మొలకెత్తిన దశలో ఉండగా, యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కానీ కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నాయని మండిపడ్డారు. రైతు సమస్యల పట్ల ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో రైతు సమస్యలే ప్రధాన ఎజెండాగా చర్చించాల్సిన అవసరం ఉందని, కానీ రాజకీయ ప్రయోజనాలకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా



ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే ఎరువులు, ముఖ్యంగా యూరియా సరఫరా చేయాలని గండ్ర డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సినీ నిర్మాత అల్లు అరవింద్ ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



హనుమకొండ టౌన్, ఆగస్టు 31 ,మేజర్ న్యూస్ సూర్య: సినీ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

## గ్రామాల్లో అంగరంగ వైభవంగా వినాయక ఉత్సవాలు
## మంత్రోచ్చారణలతో మారుమోగుతున్న పల్లెలు



గోవిందరావుపేట, ఆగస్టు 31 (మేజర్ న్యూస్ సూర్య): ఈనెల 27న ప్రారంభమైన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. మండల వ్యాప్తంగా సుమారు 120 వినాయక విగ్రహాలను ఆయా భక్తుల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 99 శాతం వినాయక మండపాలకు పోలీసులు జియో టాకింగ్ చేశారు. కాగా మండలంలోని అన్ని గ్రామాలలో గత ఐదు రోజులుగా భక్తి పాటలతో, వినాయక వ్రతకల్పాలతో, మంత్రోచ్చారణలతో గ్రామాలన్నీ మారుమోగుతున్నాయి. ప్రతిష్టించిన గణనాధులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తుండగా భక్తుల కమిటీల ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఆనవాయితీలను ఘనంగా నిర్వహిస్తున్నారు

## నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



ములుగు టౌన్, ఆగస్టు 31, (మేజర్ న్యూస్) ములుగు జిల్లా కేంద్రంలోని సఫాయి వాడ కాలనీలో నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీకి చెందిన కూన చందర్ రావు ప్రతి సంవత్సరం కాలనీలో వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తుండగా ఈ సంవత్సరం కూడా వినాయ కున్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేసినట్లు నక్క రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క రాజు, ఉత్సవ నిర్వాహకులు కూన చందర్ రావు, కాలనీ వాసులు జన్ను రఘు, మర్రి మధు, ఐత రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆది దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకుంటున్నా

### మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య : ఆది దేవుడైన వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి పాడిపంటలు పచ్చగా ఉంటూ గ్రామాలలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ వినాయకుని వేడుకున్నామని టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ లు అన్నారు వినాయకుని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఆదివారం గట్టికల్ గ్రామంలోని మణికంఠ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి జాటోత్ హమ్య నాయక్ లు హాజరై వినాయక మండపంలోని వినాయకునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి విఘ్నేశుని ఆశీస్సులు పొంది తీర్థ



ప్రసాదాలు స్వీకరించారు అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో దైవచింతన ఉండడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు యువత దైవ కార్యక్రమాలలో ముందుండి ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట చెవ్వ కాశీనాదం నరసింహమూర్తి చెవ్వ వెంకన్న బొమ్మెర కృష్ణ నంచర్ల లక్ష్మణ్ మెరుగు సత్యానారాయణ మురళి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం

# ప్రశాంత జీవితం గడపాలి




## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 31 మేజర్ న్యూస్: పదవి విరమణ అనంతరం ప్రశాంత జీవితం గడపాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు.జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలంగా సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ ఖరే, పదవి విరమణ పొందినవి. ఆర్ ఎస్త్రసురేందర్ రెడ్డి, భూపాలపల్లి హెడ్ క్వార్టర్స్, ఏ ఎస్ ఐ ఎ. మహేందర్ అడవిముత్తారం పోలీస్ స్టేషన్ ఎం.డి. తాజుద్దీన్ ఏ ఆర్ హెచ్ సి లను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సేవలు అత్యంత కఠినమైనవేనని కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం మీరు నిరంతరం శ్రమించి, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ విధులను విజయవంతంగా నిర్వహించారని ఆయన అన్నారు పదవీ విరమణ తర్వాత మీ ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలని. ఇకపై కుటుంబ సభ్యుల అభివృద్ధి కోసం సమయాన్ని కేటాయించాలని సూచించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ అడ్మిన్ ఆర్ఐ రత్నం,ఆపరేషన్ ఆర్ఐ నగేష్, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాదిరెడ్డి రిటైర్డ్ సిబ్బంది కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విఆర్కె పురం వరసిద్ధి వినాయక స్వామివారి సన్నిధిలో

# పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

### వాడ బలిజ సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డ్రర దామోదర్



వెంకటాపురంనూగూరు ఆగస్టు 31 సూర్య మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం చొక్కాల గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు స్వామివారి పూజా కార్యక్రమం తదుపరి తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రమం చేపట్టి భక్తులకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పునెం శ్రీదేవి, గ్రామ పెద్దలు సనగొండ వెంకన్న, విబిఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, వినాయక విగ్రహ ఆలయ కమిటీ సభ్యులు సనుగొండ వెంకటేష్, కొప్పుల నరసింహారావు, బద్ది ఆదినారాయణ,డి నరసింహారావు, డి అశోక్, సనగొండ దివాకర్, బొగట కళ్యాణ్, రానిబోయిన సాంబశివరావు, గారాపురాజు, సనగొండ రమేష్, బొల్లె జగన్, గగ్గూరి జయరాం, సనగొండ సాయికుమార్, గారాపు సాయికుమార్, బద్ది శ్రావణ్, సనుగొండ చంద్రశేఖర్, బద్ది శరన్, సనుగొండ కిషోర్ తోట తేజ, బొల్లె శరణ్, రానిబోయిన దినేష్,డ్రర తరుణ్, గగ్గూరి కిట్టు, జానీ, ఆకాష్, చందు, గణేష్, శివశంకర్, జనార్ధన్, ఉపేంద్ర, మహేష్, వంశి, శివ కృష్ణ, నవీన్, కామేష్, శ్రావణ్, విజయ్ కుమార్, ప్రశాంత్, మధు, రాకేష్,ఎసారయ్య, ఆర్ రాంప్రసాద్, జి కార్తీక్, లక్ష్మీనారాయణ, లక్కీ, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సరిపడా యూరియా అందించాలి

### గణపురం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి



గణపురం రూరల్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య:జిల్లాలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని గణపురం సొసైటీ మాజీ ఛైర్మన్, గండ్ర యువసేన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ రైతులకు కనీసం యూరియా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులను అనేక ఇబ్బందులను గురించేస్తుందని, రైతుబంధు, రుణమాఫీ, రైతులకు గిట్టుబాటు ధర విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు పంట నష్టం జరిగినా పట్టించుకోలేదని, యూరియా కూడా ఇవ్వని పరిస్థితికి కారణం వహించి, ఇప్పటికైనా ప్రభుత్వం భాధ్యత తీసుకొని యూరియా అందించాలని కోరారు.ఈ విషయంలో స్థానిక జిల్లా మంత్రి , జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా యంత్రాంగం, మార్క్ ఫెడ్, అధికారులు స్పందించి సరఫరా వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



గణపురం రూరల్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల బీహార్లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధానినరేంద్ర మోదీ తల్లి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం గణపురం మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంమండల ప్రధాన కార్యదర్శులు చేలుమళ్ళ ప్రవీణ్ కుమార్ బనగాని రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, బొద్దుల మొగిలి, దుగ్గిశెట్టి పున్నం చందర్ బీజేవైఎం కళాశాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ మండల ఉప అధ్యక్షులు మాదాసు మొగిలి గౌడ్ భూక్యా హరిలాల్ మండల నాయకులు మండల రాజు బిల్లా దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం

## జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజు చారి



గణపురం రూరల్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య: విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా గణపురం మండల కేంద్రానికి చెందిన చిలుమోజు రాజు చారి నియమించి నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని రాజు అన్నారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు బిక్షపతి, జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీష్ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగాచారి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నెమ్మదిగా తగ్గుతున్న గోదావరి



కన్నాయిగూడెం, ఆగస్టు 31(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం (సమ్మక్క సాగరం ) వద్ద గోదావరి గంట గంటకు నెమ్మదిగా తగ్గుతూ వస్తుంది. .సమ్మక్క బ్యారేజ్ సాధారణ స్థాయి 83 మీటర్లు కాగా ఎగువ నుంచి వస్తున్న వరదతో శుక్రవారం రోజున సాయంత్రం 6గంటలకు 82.80 మీటర్లుగా నమోదు అయినట్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుంచి వరద తగ్గుతూ వస్తుందని,.ఎగువ ప్రాంతంలో వర్షాలు తగ్గు ముఖం పట్టడంతో ఎల్లంపల్లి , మేడిగడ్డ బ్యారేజ్ మరియు ఇంద్రావతి నదుల నుంచి 7లక్షల 98వేల 870 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. బ్యారేజ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీ గాను



పూర్తి స్థాయిలో వరద ఉండటంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన నీటిని వచ్చినట్లు 59 గేట్లను ఎత్తి కిందకి వదులుతున్నట్లు ఇరిగేషన్ డీఈ శరత్



తెలిపారు.దేవాదుల పంప్ హౌస్ వద్ద గోదావరి 85 మీటర్లుగా నమోదు అవుతుందని,దేవాదుల ప్రాజెక్టు లో ఫేజ్ 2లోని 2వ మోటార్ ఆన్ చేసి 247 క్యూసెకుల నీటిని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భీంఘన్ పూర్ రిజర్వాయర్ లోకి ఎత్తి పోస్తున్నారు.





## మోడల్ కళాశాల పాఠశాలలో

## స్పాట్ అడ్మిషన్ లు



చిట్యాల, ఆగస్టు 31 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్లు పొందేందుకు మండలంలోని విద్యార్థిని విద్యా ర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలిపాధు. ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ బైపిసి సిఈసి లలో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. విద్యార్థులు తమ వెంట టి సి, స్టడీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు ఫోటోలతో హాజరు కావాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వరంగల్ కమిషనరేట్ పరిధిలో కొలువుదీరిన 6683 గణేష్ విగ్రహాలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 31, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6683 గణపతి ప్రతిమలు పూజలందుకుంటున్నాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంతవంతమైన వాతవరణంలో గణపతి నవరాత్రులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వినాయక చవితి పండుగ కొద్ది రోజుల ముందు నుండే వరంగల్ పోలీసులు గణపతి మండపాలన నిర్వహణపై నిర్వహకులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించడంతో గతంలో ఎప్పుడు లేని విధంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 6683 విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో సెంట్రల్ జోన్ పరిధిలో 2675 విగ్రహాలను ప్రతిష్టించగా , ఈస్ట్జోన్ పరిధిలో 2043 విగ్రహాలు, లాగే వెస్ట్ జోన్ పరిధిలో 1945 విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరంలో 50 శాతం అధికంగా గణేష్ మండళ్ళు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రజలు, మండప నిర్వహకులు సైతం పోలీసుల పిలుపునందుకోని 6526 విగ్రహాలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీస్ ఆన్లైన్లో నమోదు చేసుకోవడం విశేషం. విగ్రహాల సంఖ్య పెరిగిన సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది మాత్రం మరింత ఉత్సహంతో తమ పరిధిలోని ప్రతి గణపతి నవరాత్రి మండళ్లను సందర్శించడం తో పాటు, నిర్వహకులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై పోలీసులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు నిర్వహకులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాల ప్రదేశం వివరాలను ఖచ్చితం తెలుసు కోనేందుకుగాను స్థానిక పోలీసులు స్టేషన్ పరిధిలో విగ్రహాల వివరాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది మొత్తం 6354పైగా విగ్రహాలను జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని ,దీని ద్వారా స్థానిక పోలీస్ అధికారులు




పెట్రొలింగ్ సిబ్బంది సైతం పగలు, రాత్రి సమయాల్లో గణపతి మండపాలను సందర్శించడంతో పాటు మండపాలలో ఏర్పాటు చేసిన పాయింట్ బుక్లో పెట్రో సిబ్బంది సంతకాలు చేయడం ద్వారా మండప నిర్వహకులను సైతం అప్రత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి స్టేషన్ అధికారి తమ పరిధిలో నెలకొల్పబడిన గణేష్ విగ్రహాలను సందర్శించడంతో పాటు, నిర్వహకులను ఎప్పటికప్పుడు తగిన రీతిలో సూచనలు చేస్తున్నారని తెలిపారు. ఇదే రీతిలో త్వరలో నిర్వహించబడే నిమజ్జన కార్యక్రమానికి సైతం మండప నిర్వహకులు, ప్రజలు సైతం పోలీసుల సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**పాలకుర్తి ఆగస్టు 31 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో గల గజాణన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు వైట్ల పుండరీకుడు మాట్లాడుతూ గజానన ఉత్సవ సమితి స్థాపించి పది సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు. మహిళచే లలిత సహస్రనామం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, చిలుకమారి సోమేశ్వర్, తమ్మి రాంబాబు, మాదంశెట్టి భాస్కర్, కడార్ల భాను, బొమ్మగాని ప్రదీప్ కుమార్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరి మహేష్, రాపాక సోమశేఖర్, బొగ్గారాపు నాగరాజు, రాపాక ఉదయ్, ముత్తోజు రాజు, బోనగిరి సాగర్, పొన్నాల శోభన్, తాళ్లపల్లి రత్నాకర్, చిలుక మారి ప్రసాద్, చిలుకమారి దేవన్న, దేవరకొండ సత్తిబాబు, మాదంశెట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.



## బహిరంగ వేలం అనివార్య కారణాల వలన జరగడం లేదు

**జనగామ టౌన్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య**

జనగామ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బాలుర లో ఉన్నటువంటి 132 యుకలిప్టస్ బహిరంగ వేలం తేదీ ఒకటో తారీకు తొమ్మిదవ నెల 2025 మధ్యాహ్నం మూడు గంటలకు గురుకుల పాఠశాల నిర్వహించడం జరుగుచున్నది అని తెలిపినాము కానీ పై తేదీలో జరగాల్సిన బహిరంగ వేలం కొన్ని అనివార్య కారణాల వలన జరగడం లేదు అని తెలుపుచున్నాము ఇట్టి బహిరంగ వేలం తేదీని మరల ప్రకటిస్తామని తెలుపుచున్నాము ఇట్లు అటవీ క్షేత్రాధికారి ఆర్ కొండల్ రెడ్డి తెలిపారు

## వైభవంగా కుంకుమార్చన పూజా కార్యక్రమం

**జనగామ టౌన్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య**

జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభంగా నిర్వహిస్తున్నారు. భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రతి రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఐదవ వ రోజు మహిళలు సామూహిక కుంకుమార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వినాయకుడి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

## -ఉద్యమకారుల మండల అధ్యక్షులు అడిదల వీరభద్రం.



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 31.**

ఆదివారం స్థానిక బాలాజీ పేట గ్రామములో పెద్దఎత్తున ఉద్యమకారులతొ పోస్ట్ కార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండగాని రామనాదం మండల ప్రదానకార్యదర్శి ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సోమారపు వీరస్వామి రాష్ట్ర కార్యదర్శి, బయ్యారం మండల అధ్యక్షులు అడిదల వీరబద్రం, మహబుబాబాద్ జిల్లా బాద్యులు రంగశాయి పేట వాసి సురకంటి పద్మయ్యలు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా వీరస్వామి మాట్లాడుతూ ఈ పోస్ధుకార్డు ఉద్యమ ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మెరకు రాహుల్ గాంధీకి పోస్టు కార్డు ద్వారా విన్నవించు విన్నపము గతంలో మీరు ఆరు గ్యారెంటీ లల్లో భాగంగా మా ఉధ్యమకారులకు 2023 కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో బాగంగా మెనోపెస్టోలో పెట్టి ఇచ్చిన హామీలను 250 చ.గజాల ఇంటి స్థలం భూమి మరియు 25000 వేల రూపాయల ఫెంక్షన్ అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కావున ఆ హామీలను వెంటనే అమలు చేయాలని వీరస్వామి గుర్తుచేశారు. ఇదే కాకుండా రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉధ్యమకారుల ఫోరం డిమాండ్ ఏమనగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ఒక కమిటీ వేసి ఉధ్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీచేయాలి. అదేవిధంగా జార?ండ్ తరహాలో సంక్షేమ పథకాలల్లో నిదులు ఉధ్యమకారులకు 20/-శాతం బస్సుపాస్ దవాఖానలల్లో ఉచిత ట్రీట్మెంట్ రాయితీలు కల్పించాలనీ ఈ యొక్క పోస్టుకార్డులను పంపిణీ చేయడం జరిగిందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టల వీరన్న, గుగులోత్, భీముడు వేల్పుల యాలాద్రి, ఎస్కె.జాని, గ్రామ ఉధ్యమకారులు పాల్గొన్నారు.

# మంగళపల్లి హుస్సేన్ కు డాక్టరేట్ రావడం ఎంతో గర్వకారణం,




**పెద్దవంగర ఆగస్టు 31(సూర్య న్యూస్)**

నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ కు డాక్టరేట్ రావడం ఎంతో గర్వకారణం అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదులో నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ అక్రిడేషన్ అమెరికా, మరియు ఏషియన్ వేదిక్ కల్చరల్ రీసెర్చ్ ట్రైనింగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిరోజ్ థామస్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, ఫిలిం యాక్టర్ ఘర్షణ శ్రీనిఎ

ాస్, వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్. డాక్టర్ మల్లం రమేష్, స్ఫూర్తి సొసైటీ సర్వీస్ ఇండియా అడ్వైజర్ గుండూరి చేన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా కోఆర్డినేటర్ ఆకుల మంజుల చేతుల మీదుగా జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ గౌరవ డాక్టరేట్ అందుకోవడం జరిగిందని అన్నారు. సందర్భంగా పెద్దవంగర మండల చైర్మన్ మాట్లాడుతూ, గత కొద్ది సంవత్సరాలుగా జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో నిస్వార్ధంగా సామాజిక సేవ చేస్తూ, సమాజంలో జరుగుతున్న అంతరాలు, వివక్షత, స్త్రీలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అన్యాలు, అక్రమాలపై నిరంతరం పోరాటం చేయడము, ఎంతోమందికి ఉత్తేజాన్ని, ధైర్యాన్నిస్తూ, విద్యార్థుల మరియు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ చేస్తున్నందుకుగాను మంగళంపల్లి హుస్సేన్ కు గౌరవ డాక్టరేట్ దక్కడం ఎంతో అభినందనీయమని , దానితో జాతీయ మానవ హక్కుల సంఘానికి మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు, జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులందరి కృషి వల్లనే గౌరవం దక్కిందని అన్నారు.

# అన్నిదానాల కన్న అన్నదానం మిన్న

**నర్సింహుల పేట ఆగస్టు 31 సూర్య మేజర్ న్యూస్.**



అన్ని దానాల కన్న అన్నదాన మిన్న. శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఏర్పాటుచేసిన గణనాధుని విగ్రహం వద్ద శ్రీ విఘ్నేశ్వర భక్తబృందం ఆధ్వర్యంలో 5వ రోజు మహా అన్నదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తులు మరియు ప్రజల కొరకు మహానదాన కార్యక్రమం జరుపుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# యూరియాకు,,నానో యూరియాకు తేడా ఏంటి..?

## -రైతులెందుకు వ్యతిరేకిస్తున్నారు..?



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 31.** యూరియా బస్తాల కోసం రైతులు వేకువ జాము నుంచే అమ్మకం కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నారు. అయినా సరే.. పంటకు కావలసిన యూరియా బస్తా దొరకడం లేదు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద యూరియా కావలసినంత ఉందని, కావాలనే గోదాముల్లో దాచి బ్లాక్ మార్కెట్లో అమ్ముతూ.. రైతుల జేబులకు చిల్లు పెడుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఈ క్రమంలో రైతులకు నానో యూరియాను పంపిణీ చేసేందుకు ప్రభుత్వాలు సిద్ధమవుతున్నాయి. కానీ..అది తమకు వద్దంటున్నారు రైతులు.నానో యూరియా వల్ల పంటకు హాని జరుగుతుందా,రైతులు ఎందుకు నానో యూరియా వద్దంటున్నారు,యూరియా కొరత ఉన్నప్పుడు నానో యూరియా వాడాల్సిందేనని ప్రభుత్వం ఎందుకంత గట్టిగా చెప్తోంది.

మనదేశంలో నానో యూరియా ఇఫ్కో 2021లో ప్రవేశపెట్టింది.ప్రభుత్వం దీనిని పర్యావరణ హితమైనదిగా,పంట దిగుబడిని పెంచేదిగా చెప్తోంది కానీ.. రైతులు,శాస్త్రవేత్తలు మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.తాజా అధ్యయనాలు,రైతుల అనుభవాల ప్రకారం..నానో యూరియా. యూరియాకు పూర్తిగా రీప్లేస్ మెంట్ కాదు.అలాగే పంట దిగుబడి కూడా తగ్గుతుంది.దీనితో పాటు ఇది లిక్విడ్ కావడంతో..ఎక్కువ పొలం ఉన్నవారికి మందును పిచికారి చేసేందుకు లేబర్లు ఎక్కువగా కావలసి ఉంటుంది.పైగా ఒక పంటకాలంలో నానో యూరియాను 2-3 సార్లు స్ప్రే చేయాల్సి ఉంటుంది.ఫలితంగా పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. యూరియా ద్వారా పంట దిగుబడి పెరిగితే నానో యూరియా వాడటం వల్ల దిగుబడి తగ్గుతుందని రైతులు విశ్వసిస్తున్నారు.పైగా పండించే పంటలో ప్రొటీన్ కూడా తగ్గుతుందని చెప్తున్నారు.

-నానో యూరియా- యూరియా మధ్య ఉన్న తేడా ఏంటి ?

రైతులు వ్యతిరేకిస్తున్న నానో యూరియాకు - యూరియాకు మధ్య కొన్ని తేడాలున్నాయి.500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ 50 కేజీల యూరియా బ్యాగ్ కు సమానంగా ఉన్నా..కొన్ని ప్లస్, మైనస్ పాయింట్స్ కూడా ఉన్నాయి.యూరియాకు నానో యూరియాను పూర్తి రీప్లేస్మెంట్ గా వాడితే పంట దిగుబడి దారుణం పడిపోయే ప్రమాదం ఉంది.నానో యూరియాను డైరెక్ట్ గా మొక్కలపై స్ప్రే చేస్తారు.500 ఎంఎల్ బాటిల్ లో 20 గ్రాముల నైట్రోజన్ ఉంటే..45 కేజీల యూరియా బస్తాలో 46 శాతం నైట్రోజన్ ఉంటుంది.కానీ ఇది మట్టిలో పిచికారి చేయడం వల్ల పర్యావరణం కలుషితమవుతుంది.నానో యూరియా స్ప్రే చేయడం వల్ల 80-90 శాతం అందులో ఉన్న పార్టికల్స్ ను మొక్కలు వేగంగా గ్రహిస్తాయి. యూరియా పిచికారి వల్ల మొక్కలకు 25-30 శాతం పార్టికల్స్ మాత్రమే అందుతాయి. మిగతావి గాలి, నీటిలో, నేలలో కలిసిపోతాయి. నానో యూరియా వాడకం వల్ల మట్టి, నీరు, గాలి కాలుష్యం తగ్గుతాయి. యూరియా వల్ల నైట్రేట్ లీచింగ్, గ్లోబల్ వార్మింగ్, ఓజోన్ లేయర్ డిప్లీషన్ వంటి సమస్యలు పెరుగుతాయి.నానో యూరియాను పూర్తిగా రీప్లేస్మెంట్ చేస్తే దిగుబడి 10-21 శాతం తగ్గే ఛాన్స్ ఉన్నట్లు పలు అధ్యయనాలు తెలిపాయి.రూట్ వాల్యూమ్, ప్రొటీన్ కంటెంట్ కూడా తగ్గవచ్చు.యూరియాను ఎక్కువగా వాడటం కూడా మంచిది కాదు. దిగుబడి పెరిగినా నేల స్వభావం దెబ్బతింటుంది.నానో యూరియాను వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, నూనె గింజలు, పప్పు దినుసులు పంటలపై పిచికారి చేయవచ్చు.. అయితే పంట ప్రధాన దశలో ఒకసారి.. కొద్దిరోజులకు మరోసారి పిచికారి చేయాల్సి ఉంటుంది. అంటే ఒక పంట కాలంలో రెండుసార్లు నానో యూరియాను స్ప్రే చేయాల్సి ఉంటుంది.ఒక యూరియా బస్తా సబ్సిడీలో సుమారు రూ.300కు లభిస్తే.. నానో యూరియా అరలీటర్ బాటిల్ ధర రూ.240కే లభిస్తుంది.

# గణనాథుల వద్ద మహా అన్నప్రసాదాలు

**ఆత్మకూరు, ఆగస్టు 31,మేజర్ న్యూస్ (సూర్య):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆత్మకూరు గుడెపాడు కామారం, పెంచికలపేట, హౌస్ బుజుర్గ్ కటాక్షపూర్, నీరుకుళ్ళ, పెద్దాపురం, అక్కంపేట, ఆగ్రంపాడు, చౌళ్ళపల్లి,మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రం లోని గాంధీనగర్ అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో నాగరాజు టెంట్ హౌస్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణేష్ మండపాల వద్ద సంగిరెడ్డి నాగరాజు ,డాక్టర్ బత్తిని రాజు పెరుమాండ్ల శ్రీనివాస్ జిరాక్స్ సెంటర్, పాండవుల ప్రవీణ్, గోపిరెడ్డి శ్యామ్ కిరాణం, ఇర్సవడ్ల సదాశివుడు ,సంఘే మహేందర్ ,సంగే సంతోష్ ,నత్తి దేవేందర్ ,మెరుగు జితేందర్ మోటార్ బైక్ మెకానిక్ ,మంద సురేందర్, పోగాకుల రజిని ప్రభాకర్, భాషబోయిన స్వరూప సాగర్ ,గుండాల స్వాతి రాజేష్ ,రాచమల్ల మాధవి అభిషేక్, చలమల్ల శ్వేత సురేష్ రెడ్డి, మెట్టు ప్రత్యూష ప్రశాంత్ రెడ్డి, భాష బోయిన సౌజన్య హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం మహా న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మహాన్నదాన కార్యక్రమంలో స్థానిక ఎస్సై పి .తిరుపతి పాల్గొని మాట్లాడారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవాటవుతుందన్నారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని, వినాయక చవితి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ అన్నదానాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వినాయక నిమజ్జన సమయంలో ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.





# ఉపాధ్యాయుల ప్రమోషన్ల ద్వారా ఏర్పడ్డ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

## టి.పి.టి.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్



**పాలకుర్తి ఆగస్టు 31మేజర్ న్యూస్ (సూర్య)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది మరియు ఇప్పుడు నిర్వహించిన ఉపాధ్యాయుల ప్రమోషన్ ప్రక్రియ ద్వారా వేలాది ఉన్నత పాఠశాలల ఖాళీలు నిండాయి. కానీ కొంతమంది ఉపాధ్యాయులు ప్రమోషన్ తిరస్కరించ చడం ద్వారా ఏర్పడినటు వంటి ఖాళీలను కూడా ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని టి.పి.టి.ఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రమోషన్ ప్రక్రియ ద్వారా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల వేలాదికాళీలు ఏర్పడ్డాయి. దీని వలన బడుగు,బలహీనవర్గాల విద్యార్థుల,విద్యాబోధనకు ఉపాధ్యాయులు లేక విద్యాబోధన కుంటుపడే అవకాశం ఉంది. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల కాళీలను డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి వెంటనే భర్తీ చేయాలి. డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం అవుతున్న సందర్భంలో విద్యాబోధనకు ఇబ్బందులు ఎదురవుతాయి. కావున ఇప్పుడు పాఠశాలల్లో ప్రమోషన్ ద్వారా ఏర్పడ్డ ఖాళీలను వెంటనే విద్యా వాలంటీర్లను నియమించి విద్యా బోధనకు ఆటంకం లేకుండా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.


# స్వార్థపూరిత రాజకీయాలు మానుకోవాలి

**నెల్లికుదురు ఆగస్టు 31 మేజర్ న్యూస్( సూర్య)** గిరిజనులను బంజారా బిడ్డలను వేరువేరుగా చేసే స్వార్థపూరిత రాజకీయాలు చేస్తేఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు గుగులోతు నరేష్ అన్నారు. ఆదివారం మండలంలోని రత్తి రాం తండా శివారు ఊసిక చంద్రు తండాకు చెందిన నరేష్ విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసులను గిరిజనులను వేరు చేయాలనీ చుస్తే బిడ్డ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం సోయం బాబురావు బెల్లం వెంకట్రావు చేస్తున్నస్వార్ధపూరిత రాజకీయాలను వదిలిపెట్టాలని అన్నారు.మీరు వైఖరితో కొనసాగితే గిరిజ నులు బంజారా బిడ్డల చేతిలో గుణపాఠం నేర్చుకుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని తెలియజేయాలని, లేనియెడాలా రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో మేము ఏంటో చూపిస్తాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# క్షుద్ర పూజల కలకలం

**ఆత్మకూరు ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య):** ములుగు నుండిహనుమకొండ వెళ్లే జాతీయ రహదారిపై నీరుకుళ్ళ క్రాస్ వద్ద వరుసగా జరుగుతున్న క్షుద్ర పూజలు కలకలం రేపుతున్నాయి. ఆత్మకూరు గ్రామానికి చెందిన రామకృష్ణ టిఫిన్ సెంటర్ నిర్వహించే స్థలంలో తెల్లవారుజామున రహదారి పక్కన నిమ్మకాయలు, ఎర్రగుడ్లు, పసుపు, కుంకుమ, రక్తపు మరకలు కనిపించడం ప్రజల్లో భయాందోళన కలిగిస్తోంది.ఇక్కడ వద్ద టిఫిన్ సెంటర్ నడుపుతున్న రామకృష్ణ మాట్లాడుతూ"నాతో వ్యాపారం తట్టుకోలేక కొందరు ఇలాంటి క్షుద్ర పూజలు చేస్తున్నారు. రాత్రి రహస్యంగా పూజా సామగ్రి నా టిఫిన్ సెంటర్ దగ్గర వదేస్తున్నారు. నన్ను భయపెట్టాలని చూస్తున్నారు. కానీ నేను ఎలాంటి క్షుద్ర పూజలకు భయపడేది లేదు" అని ఘాటుగా స్పందించారు. వరుసగా క్షుద్ర పూజలో పాల్పడుతూ తనను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని అధికారులు గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామకృష్ణ వేడుకుంటున్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికలంటే భయపడుతున్న రేవంత్ సర్కార్



**ఆత్మకూరు ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య):** ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండలంలోని తిరుమగిరి,ఆత్మకూరు గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి ఇరసడ్ల కుమారస్వామి ఆత్మకూరు టౌన్ అధ్యక్షుడు పాపని రవీందర్ ల అధ్యక్షతన ,మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటేనే కాంగ్రెస్ బయపడుతుందని,దమ్ముంటే కోర్టు ఇచ్చిన గడువు లోపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అధికారులు ఇచ్చిన ఉత్తర్వులతో గృహలక్ష్మీ ఇల్లు కట్టుకున్న వారికి బిల్లులు చెల్లిచాలని కోర్టు తీర్పు వచ్చిన కాని ఇప్పటి వరకు చెల్లించక పోవడం సిగ్గుచేటని గ్రామాల్లోకి పోతే వారే మీకు తగిన బిద్ది చెపుతారని అన్నారు. ఈ సమావేశాల్లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాజీ ఏ ఎం సి చైర్మన్లు బొళ్లబోయిన రవియాదవ్,కాంతాల కేశవరెడ్డి సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు రెండు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద కార్యక్రమం



**గార్ల అగష్టు 31 మేజర్ న్యూస్ ( సూర్య )**

మండల కేంద్రం లోని స్థానిక జీవంచిపల్లి లో మహా గణేషుని మండపం వద్ద ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 26 వ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని వడ్లమూడి సోదరులు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వడ్లమూడి శ్రీనివాస్ సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రియాదర్శిని యూత్ వ్యవస్థాపకులు ఆప్కారి శాఖ ఏఎస్ఐ వడ్లమూడి నాగేశ్వరరావు లు ఘనంగానిర్వహించారు. ముందుగా అర్చకులు లక్ష్మి నారాయణ చార్యులు స్వామివారి కి పూజాది కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్నీ పిఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు హతిరాం నాయక్ కమిటీ సభ్యులు రావూరి ప్రశాంత్ నంద కుమార స్వామి బుడిమ సందీప్ వినయ్ శ్రీకాంత్ నేలం సాయి వడ్డేపల్లి మహేష్ ప్రియాదర్శిని యూత్ గణేష్ ఉత్సవకమిటి వ్యవస్థాపక సభ్యులు నేలం శ్రీనివాస్ కాగితాల నరేందర్ మహేందర్ వెంకన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ‘అన్న ప్రసాద వితరణ”



**పెద్దవంగర ఆగష్టు 31 (సూర్య న్యూస్ )**

పెద్దవంగర మండల కేంద్రంలో ఆర్ సి తండా ఎక్స్ రోడ్ వద్ద గణపతి నవరాత్రి ఉత్సాహాలలో భాగంగా గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటామని, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని, రాబోయే రోజుల్లో అద్భుతముగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడ్ల సతీష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎదునూరి రామచంద్రు,సంపత్, మడి పెద్ది యాకయ్య, శోభన్, లక్ష్మణ్, యాకయ్య, మురళి, రాము,రాయరాపు రాజు, రామ్మూర్తి, బిక్షం,వినయ్,అనపురం చంద్రమౌళి, కుక్కల వీరన్న, ముకేష్,సన్నీ, తులసి రితిక్, రిషి,బబ్బులు, చెర్రీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**హసన్పర్తి, ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య).**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి విద్యుత్ సంస్థలో 33 సంవత్సరాలుగా హెల్పర్ ప్రస్థానం ప్రారంభమై లైన్ ఇన్స్పెక్టర్గా వినియోగదారులకు ఎంతో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నామని హ నుమకొండ జిల్లా సూపరిటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మధుసూదన్ రావు అభిప్రాయపడ్డారు. ఆదివారం రోజు నాగారం సబ్స్టేషన్లో పదవి విరమణ చేస్తున్న రౌతు రమేష్ కుమార్ ఇన్స్పెక్టర్ సన్మాన సమావేశంలో మాట్లాడారు. రమేష్ కుమార్ ఒకపక్కప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరోపక్క దళిత బహుజన పక్షాన అనేక పోరాటాలు చేసిన నాయకుడని ఆయన వ్యక్తం చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన జీవితాన్ని ఉద్యోగ ఉద్యోగం పట్ల నిబద్ధతను చాటుకున్న రమేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. దానయ్య. హసన్పర్తి సురేష్ కుమార్ లైన్మెన్, సురేష్ ,రాజకుమార్, శ్రీనివాస్ సబ్ ఇంజనీర్, వెంకటేశ్వర్లు తదితరులు ఈ సమావేశం లో పాల్గొనారు.



## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై.. భగ్గుమన్న బిజెపి శ్రేణులు.

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 31.**



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసిసి సభ్యులు రాహుల్ గాంధీ భారత ప్రధాని నరేంద్ర మోడి ఆయన మాతృమూర్తిపై శుక్రవారం బీహార్లో జరిగిన ఒక సభలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ నాయకులు భగ్గుమన్నారు. ఆదివారం బయ్యారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ బయ్యారం బస్టాండ్ సెంటర్ లో దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ పార్లమెంట్ లో ప్రతిపక్ష పార్టీ నేతగా ఉండి,బీహార్ లో దొంగ ఓట్లు అంటూ ఒక దొంగ యాత్ర చేస్తున్నారని శ్రీనివాస్ తీవ్రంగా దుయ్యబట్టారు. బీహార్ యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ ఒక సదస్సులో మాట్లాడుతూ మోది తల్లి హీరాబేన్ గురించి అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం మహిళలోకాన్ని మొత్తాన్ని కించపర్చినట్లేనని,ఆ వ్యాఖ్యలు దేశంలోని మాతృమూర్తులందరిని బాధించాయని వెంటనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తాను చేసిన వ్యాఖ్యలను వెనెక్కి తీసుకుని, దేశంలోని మహిళ జాతికి క్షమాపణలు చెప్పాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. భారతదేశంలో మోడి సుపరిపాలనకు దేశ ప్రజల నుండి ప్రపంచ దేశాల నుండి వస్తున్న ఆదారణను చూసి,కాంగ్రెస్ పార్టీ నేతలు,ఆ పార్టీ అధిష్టానం జీర్ణించుకోలేకపోతున్నారని తుమ్మల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసారు. మోడి ప్రభుత్వంపై ఏ ఒక్క చిన్న తప్పునైన మోడీ పాలనలో వేలెత్తి చూపలేని ఆయోమయ పరిస్థితుల్లో జన్మనిచ్చిన తల్లులపై బహిరంగ సభల్లో మాట్లాడడం వారి స్థాయికి తగ్గ పనికాదని అన్నారు. రాజకీయంలో ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల వెంకటేశ్వర్లు, కురియాల చంద్రయ్య, లక్ష్మిపతి,దాసరి క్రాంతి, నాద్దునూరి మంగమ్మ, బీజ్జా కనకయ్య,వన్నం రామారావు,మేడే ఉపేంద్ర, పృథ్వి భరత్, మహేష్,విగ్నేష్,అడపు జై, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు.......

**నెల్లికుదురుఆగస్టు31 మేజర్ న్యూస్(సూర్య)**

ఓటర్అధికార్ యాత్రపేరుతోకాంగ్రెస్అగ్రనేతరాహుల్ గాంధీ బీహార్ లో చేపట్టిన యాత్రలోకాంగ్రెస్ నేతలు ప్రధానిమోడీతల్లిపైచేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామనిభారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుచందురాజుఅన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోబిజెపి మండలశాఖ ఆధ్వర్యంలోరాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. అనంతరం మండల అధ్యక్షులు చందు రాజుమండలనాయకులు తోటరమేష్ సంయుక్తంగా మాట్లాడుతూదేశ ప్రధాని తల్లి పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే క్షమాపణచెప్పాలని అన్నారు. కాంగ్రెస్ నేతలు మల్లికా ర్జునఖర్గే ఈ విషయంపైవివరణఇవ్వాలనిలేనట్లయితేఊరుకునేది లేదని అన్నారు. చేతగాని రాష్ట్రప్రభుత్వంవ్యక్తిగత విషయాలను వక్రదృష్టితో చూస్తూ అవమాని స్తున్నారని,చేతనైతే రాజకీయపరంగాఎదురుగా పోరాడాలని వ్యక్తిగతంగా దూషిస్తే ఊరుకునేది లేదనివెంటనే ప్రధానిని క్షమాపణ కోరాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లాఉపాధ్యక్షులుపర్ని ప్రభాకర్ రెడ్డి, నల్లానిపా పారారావు జనరల్ సెక్రెటరీరాసయాకిరెడ్డి,బాదావత్ సురేష్, మండల ఉపాధ్యక్షులు కుక్కలఐలయ్య,ఆరే సురేష్, బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శి శివసాయి, తోటరమేష్, కోటగిరిఅశోక్, చట్లసంతోష్, సలుగు ప్రవీణ్,మోహన్ రావు,గుంశాలి, తోటసురేష్, జెల్లకయాకన్నా, తాళ్లపెల్లి సాగర్,కనుకుంట శ్రీకాంత్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# గణపతులను దర్శించుకున్న వీరగాని మల్లేశం

**నెల్లికుదురుఆగస్టు31మేజర్ న్యూస్(సూర్య)**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో కొలువు దీరినవాడవాడకుఉన్నగణపతిమండపాలలోనిగణపతులనుఆదివారంబిఆర్ఎస్ నాయకులువీరగానిమల్లేశంగౌడ్ దర్శించుకుని,ఆయా మండపాల కమిటీ సభ్యులతో కలిసిప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విఘ్నాలు తొలగింపజేసే విఘ్ననాధుడిని గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లుతెలిపారు. ఆయనతోపాటుమండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ హెచ్ అశ్విన్,బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వరిపెల్లివెంకటేష్ ,డైరెక్టర్ సలుగుశ్రీను, నాయకులు కందగట్ల వెంకటేష్, ఈశ్వర్, మద్దివెంకన్న,కోలసోమయ్య,వెన్నంభాస్కర్ రెడ్డితదితరులు ఉన్నారు.

# పీర్యా నాయక్ కుటుంబానికి చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శ...



**కేసముద్రం ఆగస్టు 31:**

కేసముద్రం మున్సిపాలిటీ సబ్ స్టేషన్ తండా కు చెందిన గుగులోత్ పీర్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా పీర్యా నాయక్ భార్య బిచ్చాలి, కుమారుడు రాము, కుమార్తెలు సుజాత, సునీత, సంగీతల ను ఆదివారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి పీర్యా నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం తన వంతు సహాయంగా మృతుని కుటుంబానికి వందకిలోల బియ్యం,15 కిలోల మంచి నూనెను అందజేశారు.ఈ సందర్భంగా బారాస గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ...కేసముద్రం మండలం లో ఏ గ్రామం లోనైనా సరే పేద కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని మర్చిపోలేమని అన్నారు.అదేవిధంగా సుభద్ర మాట్లాడుతూ...ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట గోపాల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుగులోత్ హనుమ, వాంకుడోత్ రమేష్, సుభద్ర, వాంకుడోత్ భీమా నాయక్, వాంకుడోత్ రాజా, పార్వతి,గుగులోత్ రవీందర్,నరేష్,శంకర్, తండా వాసులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**మహబూబాబాద్ టౌన్ ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య)**

మహబూబాబాద్ పట్టణంలోని గుమ్ముడూరు నందు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూర్ణపు సోమయ్య, శేషం చిన్న, యార్ల మురళిధర్ రెడ్డి, మంగళపెల్లి రాజకుమార్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కమిటీ సభ్యుల సహకారంతో మహా అన్న ప్రసాద వితంతరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు. ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని, అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుందని అన్నారు. అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని, అదేవిదంగా అన్నదానం ద్వారా ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కొర్ని యాకయ్య, యుగంధర్, మట్టే శేఖర్, జినిక సైదులు, మట్టే నరేష్, పడిశాల కుమార్, పడిశాల వెంకన్న, శాకుల అజయ్, చాగంటి భాగ్యమ్మ, సర్వయ్య, మాదాసు శ్రీను, మాదాసు మల్లేష్, మాదాసు నవీన్, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు దాతలకు, మరియు భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

# విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలి...

**కేసముద్రం,ఆగస్టు 31:**



విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు, దన్న సరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు అన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ, నక్షత్ర వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అల్లం నాగేశ్వర్ రావు ఆదివారం గణపతి మండపాలను సందర్శించి, విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలు భక్తి భావం పెంపొందించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముత్యాల శివ కుమార్,గొట్టం సుభాష్,గొట్టం లక్ష్మణ్, బట్టు ఐలయ్య, అల్లం శ్రీకాంత్, ఎండీ రషీద్ ఖాన్, నర్సింగం వెంకటేశ్వర్లు,బాదావత్ గణేష్,బానోత్ నరేష్, పవన్, మోషన్, సుక్య, గొట్టం సతీష్, బానోత్ వెంకన్న,తరాల వెంకన్న,

# రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

**పెద్దవంగర ఆగస్టు 31(సూర్య న్యూస్)**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను మండల బిజెపి నాయకులు దహనం చేశారు. పెద్దవంగర మండల కేంద్రంలో ఆదివారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కట్టొజు భాస్కరాచారి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భాస్కరా చారి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని, రాజకీయంగా ఎదుర్కోలేకనే మోడీ తల్లి పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, తీవ్రంగా ఖండిస్తున్నామని,వెంటనే రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొయ్యాడ ముఖేష్, కార్యదర్శి చట్టు సుధాకర్, శ్యామ్, బూత్ అధ్యక్షులు రాపోలు అన్వేష్, ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యాఖ్యల పట్ల బిజెపి నిరసన...

**కేసముద్రం,ఆగస్టు 31:**



దర్భంగాలో 'ఓటర్ అధికార్ యాత్ర' సందర్భంగా విపక్ష పార్టీల బహిరంగ సభ వేదిక నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన దివంగత తల్లి హీరాబెన్ మోడీ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చెసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జ్యోతిరావు పూలే సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ, తేజశ్వి యాదవ్ ల దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ..ప్రధాని మోడీ, దివంగత తల్లిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అభ్యంతర కరమైన,అనుచిత వ్యాఖ్యలను బీజేపి కేసముద్రం మండలం శాఖ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరాచారి మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆయన దివంగత తల్లి హీరాబెన్ మోడీ పై ఉపయోగించిన అగౌరవ భాష అత్యంత అనుచితమైనదని,ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం,భారత దేశ మహిళల,ప్రజల భావోద్వేగాలను కించపరిచినట్లేనని విమర్శించారు.రాహుల్ గాంధీ, తేజశ్వి యాదవ్ లు దేశ ప్రజలకు,మాతృ మూర్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ఉపాధ్యక్షులు నాగన బోయిన చంద్రకళ, చెలగోల వెంకటేష్, మండల నాయకులు బొల్లోజు వీరన్న, సింగంశెట్టి మధుకర్, పూర్ణకంట్టి భాస్కర్, మల్యాల రాములు, వాంకుడోత్ నరేష్,బెజ్జం యాకాంబ్రం, జంగిటి అనిల్,మూడావత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న చెన్నూరు రిజర్వాయర్ కు నిధులు మంజూరు



**కొడకండ్ల,ఆగస్టు31 మేజర్ (సూర్య)**
ఈసందర్భంగా కొడకండ్ల బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న,మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ,పాలకుర్తి నియోజకవర్గంలోని రైతులకు చిరాకాలంగ ఎదురుచూస్తున్న చెన్నూరు, పాలకుర్తి ,రిజర్వాయర్ ప్రాజెక్టుకు రాష్ట్ర కేబినెట్, శనివారం రోజున?1,015 కోట్ల నిధులతో ఆమోదం తెలిపిందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చానహమీలను, నెరవేరుస్తూ, ఈ ప్రాజెక్టు కోసం నిరంతరం కృషి చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూన్నామని నియోజకవర్గ ప్రజల తరపున కొనియాడారు, పలుమార్లు అసెంబ్లీలో రైతుల సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ చెన్నూరు రిజర్వాయర్ అత్యవసరతను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చారన్నారు, రైతుల పక్షాన నిరంతరం పోరాడుతూఈ ప్రాజెక్టును సాకారం చేయించడంలో, ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేశారని మరియు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,బట్టివిక్రమార్కకి పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి గంజి ప్రసాద్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, మండల యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్ యాదవ్,మండల ఉపాధ్యక్షులు బోమ్మెర బోయిన మహేందర్ ఏఎంసి డైరెక్టర్ వలబోజు రమేష్,బానోత్ యాకుబ్,నా యాక్, మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు, వంశీ,సినీయర్ నాయకులు,రవిందర్, నాయిని కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు చుక్కలు చూపెట్టాలి

## -కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,



**పెద్దవంగర ఆగస్టు 31,(సూర్య న్యూస్)**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలైన టిఆర్ఎస్ బిజెపిలకు చుక్కలు చూపెట్టాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాల గ్రామం నాయకులతో సమన్వయ కమిటీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జీలతో కలిసి నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా ఏంటో బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చూపించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని,కొత్త పాత అనే తేడా లేకుండా పనిచేయాలని, ఎంపీటీసీ, సర్పంచ్, టికెట్ ఎవరికీ ఇచ్చిన కలిసి పనిచేయాలని కార్యకర్తలకు నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి విజయపాల్ రెడ్డి,ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ సంకేపల్లి రవీందర్ రెడ్డి, తొర్రూర్ ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు సీతారామ్ నాయక్, మాజీ ఎంపీపీ బొమ్మరబోయిన రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్,సోమన్న నాయక్, మండల సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, లింగమూర్తి,మండల యూత్ ఉపాధ్యక్షుడు ఆవుల మహేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పాక శ్రీనువాస్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరంగారెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు రజినీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొగులాగని సోంమల్లు, సోమేశ్వర్,కుమార్, సత్యనారాయణ, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి చేసుకుని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 31,మేజర్ న్యూస్ (సూర్య):**



పెళ్లి చేసుకుని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.మహబూబాబాద్ టౌన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ ప్రాంతానికి చెందిన ఒక వివాహిత మహిళను తన భర్త కాపురానికి తీసుకెళ్లకుండా చిత్రహింసలు పెడుతున్నాడని తన భర్తకు తన అత్తమామలు కూడా సపోర్ట్ చేస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా కేవలం కట్నకానుకల కోసమే తనను పెళ్లి చేసుకొని కాపురానికి తీసుకెళ్లకుండా మోసం చేసిన తన భర్త అత్తమామలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేంద్ర రెడ్డి తెలిపారు.

# నూతన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు సన్మానం



**భీమదేవరపల్లి, ఆగస్టు 31(మేజర్ న్యూస్ సూర్య):**
కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిదురాల స్వరూప అన్నారు. ఆదివారం నాడు భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఏర్పాటుచేసిన మహిళా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పురుషులతో సమానంగా మహిళలు కూడా ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. దానికి తగ్గట్టుగానే మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రాబోయే ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో మహిళలకు ప్రాధాన్యత లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ముత్తారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బొక్కల స్రవంతి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తే తప్పకుండా విజయం సాధించి చూపెడతామని అన్నారు. ఈ సమావేశంలో గాదపాక శారద, రొంటాల అన్నపూర్ణ, సుహాసిని, విజయ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు



**జనగామ టౌన్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య**
జనగామ పట్టణంలో ఈరోజు స్థానిక సంగారి వాడలో ధర్మకంచ వినాయక మండపం వద్ద సమగర మోచి కుల సంఘం మరియు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులు సల్ల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, చంద్రగిరి రాజు, మాస రాజు, సల్ల శివకుమార్, చంద్రగిరి స్వామి, రాయకోట సత్యం,చెంద్రగిరి.మణికంఠ మరియు సల్ల దుర్గేష్, చంద్రగిరి కార్తీక్, తదితర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# విఘ్న గణపతి అలంకరణలో వినాయకుడు

**భీమదేవరపల్లి, ఆగస్టు 31(మేజర్ న్యూస్ సూర్య):**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో విఘ్న గణపతి అలంకరణలో వినాయకుడు భక్తులకు దర్శనమిచ్చాడు. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు వినాయకుడికి పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం పూలతో, పసుపు, ఎరుపు వంటి రంగుల వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యావరణ హితంగా, సహజ సిద్ధమైన వస్తువులతో విఘ్నేశ్వరుడిని అలంకరించడం భక్తితో పాటు సృజనాత్మకతను జోడించి ఆరాధించే ఒక పవిత్ర ప్రక్రియ అని, లంబోదరుడిని దర్శించుకోవడంతో సర్వ విఘ్నాలు తొలుగుతాయని ఆలయ అర్చకులు అన్నారు.

# రేణుక ఎల్లమ్మ దేవి ఫోక్ సాంగ్ ప్రారంభం



**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఆగస్టు 31):-** శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఫోక్ సాంగ్ క్లాప్ కొట్టి ప్రారంభించిన... మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టిపిసిసి కార్యదర్శి కంచ రాములు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత క్లబ్బులు పబ్బుల పేరుతో యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా మన తెలంగాణ సంస్కృతిలో ఉన్న కట్టు,బొట్టు,బోనం ఆచారాలను కాపాడే ఇలాంటి కార్యక్రమాల వల్ల మన సంస్కృతి సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడమే కాకుండా మనలో ఉన్న కళాకారులను గుర్తించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్న వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారితో పాటు యూనిట్ ముఖ్య సలహాదారుడు.కూచన. సుప్రీం డైరెక్టర్ సందీప్ సామ్ కొరియోగ్రాఫర్ సన్నీ కెమెరామెన్ మహేష్ హీరోయిన్ ఉమా రేచర్ల. సహాయ నటరాలు సస్విత మరియు యూనిట్ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు..ఇలాంటి మరిన్ని పాటలను తెలంగాణ ప్రజలకు అందించేందుకు కష్టపడుతున్న నటుడు పంబాల సుధాకర్ ని ప్రత్యేకంగా అభినందించారు..ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బడికె కృష్ణస్వామి, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇంద్ర,జనగామ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మంగశంకర్ ప్రైమ్ 1.సీఈవో మారేడు వినయ్ కుమార్, జెరి పోతుల పరశురాములు, ఉపేందర్ రెడ్డి, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



**గార్ల అగష్టు 31 మేజర్ న్యూస్ ( సూర్య )**

గార్ల మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు ఆశీర్వదిస్తే గార్ల పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని మండల కేంద్రంలోని ఒకటో వార్డుకు చెందిన మాజీ వార్డు సభ్యులు మొగిలి వెంకన్న అన్నారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మొగిలి వెంకన్న మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయబోతున్నానని మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు అవకాశం ఇస్తే సర్పంచ్ పదవి చేపట్టిన మొదటి పనిగా యువత ఎన్నో ఏళ్ళుగా ఎదరు చూస్తున్న క్రీడా మైదానాన్ని పూర్తి చేయిస్తానని అలాగే పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్య అయినటువంటి కోతుల బెడదను అరికట్టడానికి కృషి చేస్తానని పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మేజర్ గ్రామపంచాయతీ కి వచ్చే నిధుల ద్వారా గార్ల పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ సమావేశంలో నర్రా వెంకన్న విశ్వనాథం గంట రాజు ఎస్ కె కాజా మియా తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక



**కొడకండ్ల,ఆగస్టు31 మేజర్ (సూర్య)**

మండల కేంద్రంలోనీ గౌడ కమ్యూనిటీ భవనం లో కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ దేశగాని శ్రీశైలం అధ్యక్షతన జరగగా, సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా నర్మెట శేఖర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నర్మెట శేఖర్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐక్యంగా ఉండాలని, సుమారుగా రాష్ట్రం లో 75లక్షల మంది గౌడ కులస్తులే ఉన్నారని, గౌడ కులస్తులు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారమే దిశగా పోరాడొచ్చని, సర్వాయి పాపన్న రక్తమే పోరాడే రక్తమని,ప్రాణాలకు తెగించి 30అడుగుల తాటిచెట్టును రోజుకు రెండు సార్లు ఎక్కి, కత్తి మీద సాము అయినటువంటి వృత్తి మన గౌడ వృత్తి చాలా గొప్పగా కొనియాడారు. గౌడ కులస్తులు బానిస బతుకులు కాదని,ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాన్ని నడిపిస్తు,పరిపాలిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి గా పనస శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు గా జలగం సోమన్న , దేశగాని సోమయ్య,ఉపాధ్యక్షులుగా దేశగాని సైదులు, నర్మెట శ్రీను, బొమ్మగాని వెంకన్న కార్యదర్శులుగా నూనెముంతల మనోహర్,గిరగాని యకన్న, కోశాధికారిగా బిసు సమ్మయ్య లను తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మొండ్రాయి ,లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, రామవరం ,పాకాల, కొడకండ్ల,రంగాపురం ,నర్సింగాపురం ,ఏడునూతుల గ్రామాల గౌడ సంఘం అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు ,డైరెక్టర్లు ,సభ్యులు మరియు గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట శ్రీనివాస్ ,సీనియర్ జర్నలిస్ట్ బాల్నే వెంకన్న, గోపా అధ్యక్షులు కారిపోతుల దయానంద్ ,దూలం సతీష్ ,పల్లె ఉప్పలయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా వస్తుందా రాదా.



**నర్సింహులపేట ఆగస్టు 31 సూర్య మేజర్ న్యూస్.**

యూరియా వస్తుందా రాదా ఏవో వినయ్ కుమార్ పై రైతుల ఆగ్రహం. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా కూపన్లు ఇస్తారని ఐదు రోజుల నుండి తిరిగిన ఆదివారం కొంతమందికే యూరియా కూపన్లు ఇవ్వడంపై రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు యూరియా ఎప్పుడొస్తుందో అన్న సమాచారం మీ దగ్గర ఉందా అని రైతులు ఏవో ను ప్రశ్నించారు. వందల మంది పని పాట మానేసి సుమారు ఐదు రోజుల నుండి యూరియా కోసం మీ చుట్టూ మీ ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటే యూరియా వస్తుందా రాదా ఎప్పుడొస్తుంది అన్న సమాచారం చెప్పలేకపోవడంపై రైతులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఈ విధంగా గ్రామాల రైతులు పాల్గొన్నారు. యూరియా పై ఏవో వినయ్ కుమార్ ను వివరణ కోరగా శుక్రవారం వచ్చేది ఉండే అనివార్య కారణాలవల్ల రాలేదు. సోమవారం ఒక లోడు యూరియా వస్తుంది ఆ లోడులో వచ్చే యూరియా బస్తాలకు మాత్రమే కూపన్లు జారీ చేశాం. రెండవ లోడు యూరియాకు కూపన్లు జారీ చేస్తున్నాం.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జనగామ టౌన్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య**



రుతుక్రమం మారినపుడు సంభవించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ లయన్స్ క్లబ్ జనగామ కింగ్స్ అధ్యక్షుడు లయన్ డా రంజిత్ కుమార్ అన్నారు. కింగ్స్ క్లబ్ మిలీనియం క్లబ్ సంయుక్తంగఆదివారం స్థానిక వీవర్స్ కాలనీలో ఆంజనేయ స్వామి గుడి వద్ద మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈశిబిరంలో వివిధ విభాగాలకు సంబంధించిన డాక్టర్లు కే. రంజిత్ కుమార్,డాక్టర్ ఏ విజ్ఞ శ్రీ, డాక్టర్ ప్రీతి దయాల్, డాక్టర్ నిశాంత్, డాక్టర్ స్వప్న మూర్తి, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ కనకరాజు,డాక్టర్ నవీన్, డాక్టర్ శివకుమార్ పాల్గొనీ సుమారుగా 450 మంది అవసరర్థులకు వైద్య సేవలందించారు. పరీక్షలు నిర్వహించి సూచనలతో పాటు అవసరార్థులకు తగినన్ని మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు గారు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లను మరియు క్లబ్బు సభ్యులను అభినందించారు. మిలీనియం క్లబ్ అధ్యక్షుడు లయన్ బండ బిక్షపతి తొలుత స్వాగతం పలికారు. శిబిరంలో పాల్గొన్న డాక్టర్లను అభినందిస్తూ కోఆర్డినేటర్ శ్రీరామ్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ బైరు వెంకటేశ్వర్లు డాక్టర్ల బృందం సభ్యులను అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్లు ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి వెంకట ప్రసాద్, సభ్యులు యాట వెంకటేశ్వర్లు, వెర్రి వేణుగోపాల్ రెడ్డి, బొంతపల్లి నాగరాజు, పూర్ణచందర్, బిట్ల నాగేంద్రబాబు, కొండ కిరణ్, బత్తిని కిషోర్, ఎనగందుల వెంకటేష్, కొండ శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ, పిట్టల సురేష్ వెంకటేష్, పాసి కంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**కొడకండ్ల, ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య)**

బ్లాక్ ఆఫీస్ యూత్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నర్మెట్ట రమేష్, చెరుకు సంపత్, ఏదుల ఆనంద్, మరియు కమిటీ సభ్యులు పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కమిటీ సభ్యుల సహకారంతో మహా అన్న ప్రసాద వితంతరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు. ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని, అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుందని అన్నారు. అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని, అదేవిదంగా అన్నదానం ద్వారాఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత దేశగాని హరీష్ గౌడ్ కమిటీ సభ్యులు, బ్లాక్ ఆఫీస్ యూత్ అధ్యక్షులు నర్మెట శ్రీనివాస్ మరియు నర్మెట సాంబయ్య దేశగాని రాముఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.అనంతరం కమిటీ సభ్యులు మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు దాతలకు, మరియు భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్ ఎఫ్ ఐ ఆర్ నేషనల్ కన్వెన్షన్ కి బయలుదేరిన దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగస్తుల సంఘ్ నాయకులు ఉద్యోగులు




**కాజీపేట ఆగస్టు 31 మేజర్ న్యూస్ (సూర్య)**

సెప్టెంబర్ 2, 3, 4 తేదీలలో జరగబోయే 31 వ ఎన్ ఎఫ్ ఐ ఆర్ నేషనల్ కన్వెన్షన్ కి దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగ సంఘాలు, రైల్వే ఉద్యోగులు ప్రత్యేక రైలు ద్వారా ఢిల్లీకి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాజీపేట ఇంజనీరింగ్ బ్రాంచ్ నుండి పెద్ద ఎత్తున ఉద్యోగ నాయకులు పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగ సంఘాల నాయకులు కే దిలీప్ ముందుండి ఉద్యోగస్తులతో న్యూఢిల్లీకి ప్రత్యేక రైలులో ప్రయాణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి వెంకటనారాయణ మరియు ఇతర బ్రాంచీల సెక్రటరీలు చైర్మన్లు పాల్గొన్నారు.

# ప్రయోగాత్మక విద్యతోనే ప్రతిభావంతులు



**దేవరుప్పుల ఆగస్టు 31 మేజర్ న్యూస్ (సూర్య):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తరగతుల వారీగా ఆయా సబ్జెక్టుల్లో తీర్చిదిద్దడానికి చేపట్టిన బోధనాభ్యాసన సామాగ్రి (టిఎల్ఎం) మేళాతో ప్రత్యేక బోధన పద్ధతులు అమలు చేయడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేస్తున్నారని దేవరుప్పుల ఎంఈవో గుంటిపల్లి కళావతి అన్నారు. ఇందుకోసం తెలుగు, గణితం, ఆంగ్లం, పర్యావరణ శాస్త్రం, సబ్జెక్టులను బోధించడానికి మండల స్థాయి ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో టిఎల్ఎం కృత్య మేళాను మండలంలోని సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్స్ లో నిర్వహించిన రెండు రోజుల కృత్య మేళ ఆదివారం ముగిసింది. ఈ కృత్య మేళాలో భాగంగా మండలంలోని హరిజన కాలని నీర్మాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ గణితశాస్త్ర విభాగంలో రూపొందించిన కృత్యం మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ సూత్రాలు నిర్వచనాలు తెలిస్తే గణితమంతా సులభమైనది ఇంకొకటి ఉండదని వందకు వంద మార్కులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని గణితాన్ని సులభంగా అర్థం చేసుకునే కృత్యాలను సులభంగా అర్థమయ్యే రీతిలో ఉపయోగించి బోధించవచ్చని ఆ కృత్యం పనితీరును వివరించారు. కేవలం ఓకే ఒక టిఎల్ఎం తో దాదాపు 50 రకాల గణిత కాంప్లెక్స్ నీ నేర్పించే విధంగా తయారు చేశామని విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని తెలియజేశారు. గణిత బోధనాభ్యాసన సామాగ్రి కృత్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ ను ఎంఈవో కళావతి ప్రత్యేకంగా అభినందించి మొదటి బహుమతి అందజేశారు. జిల్లా స్థాయి కృత్య మేళలో ప్రతిభ కనబరిచి మండలానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్ కోలుకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## వినాయకుడిని దర్శించుకున్న ఎస్ఐ

**భీమదేవరపల్లి, ఆగస్టు 31(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు అంబేద్కర్ భవన్ లో కొలువుదీరిన గణనాథుడిని ఆదివారం ముల్కనూర్ ఎస్ఐ రాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండపం నిర్వాహకులు ఎస్ఐ రాజు ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బిజెపి నాయకులు మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో మండపం వద్ద ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్ఐ రాజు ప్రారంభించారు. ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు.

## అన్నదాన కార్యక్రమం....

**జనగామ టౌన్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య**



జనగామ పట్టణంలోని కుర్మవాడ శ్రీ అభయ ఆంజనేయ స్వామి గణేష్ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ప్రతి నిత్యం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలో బాగంగా ప్రతి సంవత్సరం మట్టి గణపతిని పూజిస్తూ ఘనంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదం పట్ల హర్షం



గణపురం రూరల్ ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య: అసెంబ్లీలో రిజర్వేషన్ల కాప్ ఎత్తివేస్తూ బిసి లకు 42శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేసినందుకు బిల్లు ఆమోదించిన సందర్భంగా భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం 50 శాతం పరిమితి రిజర్వేషన్లు అమలు చేసి బీసీలకు అన్యాయం చేశారని.కామారెడ్డి డిక్లరేషన్ లో లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎలక్షన్ సందర్భంగా ఇచ్చిన వాగ్దానం నెరవేరుస్తున్నందుకు, అమలు పిలుస్తున్నాం దుకు కృతజ్ఞతలు తెలిపారు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు మంత్రి వర్గానికి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి డిసిసిఅధ్యక్షులు అయితే ప్రకాష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతూ బిసి సమాజం తరపున హర్షం వ్యక్తం చేశారు.

# సిపిఎస్ అంతం.. పిఆర్టీయు పంతం

### నేటి ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలి

### పిఆర్టీయు మండల శాఖ అధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు31,మేజర్ న్యూస్(సూర్య): సిపిఎస్ అంతం, పీఆర్టీయు పంతం అంటూ నేటి సోమవారం ఛలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఆర్టీయు స్టేషన్ ఘనపూర్ మండల శాఖ అధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడ సిపిఎస్ రద్దు చేస్తానని తన మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అనివార్య పరిస్థితుల్లో ఉపాధ్యాయులు పోరు బాట పట్టాల్సిన అవసరమని సిపిఎస్ అంతం పిఆర్టీయు పంతం అనే నినాదంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లగం దామోదర్ రెడ్డి పిలుపు మేరకు ఛలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమానికి మండలంలోని సిపిఎస్ ఉపాధ్యాయులు అంతా పెద్ద ఎత్తున తరలి రావాలని గిరెడ్డి ప్రమోద్ రెడ్డి కోరారు.ఉపాధ్యాయులు నలుపు రంగు చొక్క, ప్యాంటు, ఉపాధ్యాయ రాల్లు నలుపు రంగు చీర ధరించి ధర్నాకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి వంగ రఘు, పిట్టల వెంకటేశ్వర్లు వి.మురళి,కె. ప్రకాష్,ఎ.భాస్కర్ రెడ్డి,పి.వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# గణేశ్ మండపాల వద్ద అన్నదానాలు ప్రత్యేక పూజలు



గీసుగొండ ఆగస్ట్ 31 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని పలు వినాయక మండపాల వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.ఆదివారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్ ప్రారంభించారు.కార్యక్రమంలో వీరగోని రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ రడం వినోద,రడం శ్రావ్య,అల్లం స్వప్న,పెగ్గలపాటి లక్ష్మీ నారాయణ,కర్ణకంటి రఘు,వటుకుల గోపిరెడ్డి,సాయి వర్మ,రామగోని నితిన్,దత్తు పాల్గొన్నారు.అలాగే ఎలుకుర్తి హవేలీ గ్రామములో విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో నిమ్స్ హాస్పటల్ లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేష్ ప్రత్యేక పూజలు చేశారు.





# ఏఎమ్మార్ ఓసిపి లో మహా అన్నదానం

### వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 3వేల మంది భక్తులకు అన్నదానం



మల్హర్, ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య : గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని తాడిచర్ల ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులోని ఏఎమ్మార్ కార్యాలయం ఆవరణ లో ఆదివారం మహా అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధికారులు, కార్మికులు, సిబ్బందితో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన 3000 మందికి పైగా భక్తులకు మహాఅన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనజర్ కేఎస్ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ అధికారి సురేష్ బాబు , హెచ్ఆర్ డీజీఎం రమేష్ బాబు, ఏఎమ్మార్ ఉద్యోగులు, కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సిఐ,ఎస్ఐ



ఎనుమాముల, ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య: 14 డివిజన్ ఇంద్రమ్మ కాలనీ ఫేస్ వన్ ముసలమ్మ కుంటలో వినాయక నవరాత్రులలో భాగంగా ఆదివారం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఎనుమాముల సిఐ సురేష్ ఎస్సైరాజు, ఏ ఎస్ ఐ సదానందం లు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు,

# ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం



నర్సంపేట, ఆగస్టు 31, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట ద్వారకా కన్వెన్షన్ హాల్లో పొలిటికల్ సైన్స్ లెక్చరర్ వెంకటయ్య సార్ ఉద్యోగ విరమణ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వెంకటయ్య సార్ తమకు విద్యా బోధనతో పాటు జీవిత విలువలు, సామాజిక బాధ్యతలను కూడా నేర్పారని, ఆయన శిక్షణతోనే తమ కెరీర్లో ఉన్నత స్థాయికి చేరుకున్నామని కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాక సార్ సేవలు మరువలేనివని, విద్యారంగానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్స్ కాలనీలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం



హసన్పర్తి, ఆగస్టు 31, మేజర్ న్యూస్ (సూర్య): ప్రొఫెసర్స్ కాలనీ వాసులందరూ సామూహికంగా నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఫార్చ్యూన్ హిల్స్ లో ఉన్న జమ్మికుంట సిఐ శూదగాని రామకృష్ణ, ప్రొఫెసర్ కాలనీ వాసులు సంయుక్తంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. అన్ని దానాలకంటే అన్న దానం మహాదానం గా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మనుషులు మారాలి మనుషుల మనసులు మారాలన్నారు. దయాగుణం, దానగుణం, దాతృత్వం, కృతజ్ఞత భావం, మంచితనము, నిజాయితీ, ఎదుటివారి మనసుని గాయపరచకుండా మధురంగా మాట్లాడడం ప్రతి ఒక్కరికి ఉండాలని అప్పుడే సమాజం దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. సమాజ హితం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలి. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ శివకుమార్, పాపిశెట్టి శ్రీధర్,ప్రొఫెసర్ రామయ్య, డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు,ప్రొఫెసర్ శోభ,బొక్క కుమార్, మహేందర్ రాజు, దేశిని శ్రీధర్, జనగాం శివ కుమార్, ఈశ్వర్, సతీష్, కిషోర్ కుమార్, లక్ష్మణ్ రావు, సంపత్ రెడ్డి , సుధాకర్,రవీందర్, చంద్రమోహన్ మహేందర్ రెడ్డి , మండల భిక్షపతి (బాపు)తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అవమానకర వ్యాఖ్యలు సిగ్గుచేటు






**నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్**

ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య: మోడీ తల్లిపై అభ్యంతరకర వ్యాఖ్యలను నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం భారత్ ను ప్రపంచ విశ్వ గురువుగా చేయడమే లక్ష్యంగా రోజుకు 18 గంటల పాటు నిస్వార్థ సేవ చేస్తూ..దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంవైపు నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీపై ఆయన తల్లిపై రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ అన్నారు. ప్రధాని మోడీపై, ఆయన తల్లిపై కాంగ్రెస్ నాయకులు అభ్యంతరకరమైన వ్యాఖ్యలను నిరసిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో బిజెపి బిజెపి శ్రేణులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోడీపై మరియు ఆయన తల్లిపై అభ్యంతరకరమైన రీతిలో వ్యాఖ్యలు చేయడం, వాటిని రాహుల్ గాంధీ ఖండించకపోవడం విష సంస్కృతికి నిదర్శనమన్నారు. విదేశీ విష సంస్కృతిలో పుట్టి పెరిగిన రాహుల్ గాంధీకి తల్లి విలువ ఏం తెలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఓట్ల రాజకీయాల కోసం నరేంద్ర మోడీ తల్లిని సైతం రాజకీయాల్లోకి లాగి విషపు ఆనందాన్ని పొందుతున్నాడన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుపేద బీసీ కులానికి చెందిన వాడని, ఆయన తల్లి ఆయనను భారతదేశ విలువలతో పెంచిందని, మరి విదేశాల్లో పుట్టి పెరిగిన సోనియమ్మ రాహుల్ గాంధీకి నేర్పిన విలువలు ఇవేనా అంటూ నాగరాజు గౌడ్ ప్రశ్నించారు. రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని ఆదర్శవంతమైన తల్లిని ఇలా తన స్వార్థం కోసం వాడుకునే రాహుల్ గాంధీ దిగజారుడుతనాన్ని భారతదేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. జరిగిన సంఘటనలకు రాహుల్ గాంధీ బాధ్యత వహించి వెంటనే ప్రధాని నరేంద్ర మోడీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధానినవుతానని కలలుగంటున్న రాహుల్ కు రానున్న రోజుల్లో కనీసం డిపాజిట్ కూడా రాదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మరింతగా దిగజారుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనాన్ని ప్రజలు ఛీకొడుతున్నారని నాగరాజు గౌడ్ అసహ్యించుకున్నారు. బీహార్ రాష్ట్రంలో ప్రజల్ని తప్పుదారి పట్టిస్తూ..విద్వేష పూరిత సంస్కృతికి రాహుల్ గాంధీ ఆజ్యం పోస్తున్నాడని మండిపడ్డాడు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నిన దేశ ప్రజలు బిజెపి వైపే ఉంటారన్నారు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పకపోతే దేశ ప్రజలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతారని నాగరాజు గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు గాజుల అజయ్ బండారి సమ్మయ్య బిజెపి సీనియర్ నాయకుడు కోరసురేందర్ రెడ్డి బూతు అధ్యక్షుడు కనికంటే వెంకటేష్, శ్రీపతి శివ కన్నూరి సాదయ్య బొడ్డు రాజేందర్ మండల నాయకుడు చాటకుల తిరుపతి తిరుపతి శ్రీపతి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం




జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 31): హైదరాబాదులోని సుచిత్ర కాలనీలో విక్టరీ చోట కాన్ కరాటే అకాడమీ నిర్వహించిన బెల్టు గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి జనగామ జిల్లా విద్యార్థులు పాల్గొన్నారు అని జనగామ విక్టరీ చోట కరాటే అకాడమీ మాస్టర్ ఒరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు పర్పుల్ బెల్ట్ పొందిన వారిలో జెస్సికా, మనస్విన్, సామ్యూల్ జాన్, గ్రీన్ బెల్ట్ పొందిన వారిలో వర్షిని, అవంతిక, సాయిరాం, ఎల్లో బెల్ట్ హృతిక, అక్షయ,అశ్వత్ చంద్ర



పొందారు. వీరిని విక్టరీ చోట ఖాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ మాస్టర్ ఒరుగంట సంతోష్ కుమార్ ఇన్స్ట్రక్టర్స్ కార్తీక్, చేల్లోజు అక్షయ మణి వర్ధన్, సోనియా ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాయపర్తి,ఆగస్టు 31(మేజర్ న్యూస్ సూర్య); మండలంలోని మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009- 2010 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్దులు పాఠశాలలో తిరుగుతూ చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అలనాటి గురువులు విజయ భద్రయ్య,రావుల భాస్కరరావు,తండా ప్రభాకర్, సోమయ్య, విజయలక్ష్మి, తిరునాగారి నిర్మల, మారం రోజా రాణి, మీనా కుమారి, ఉప్పలయ్య,జివిఆర్ లను మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోలా రాజు,కొమ్ము ప్రభాకర్,ఎండి రహీం, బోయిని సంపత్,బాధ అశోక్,పోతార్ల సుధాకర్, నాయిని శ్రీను,సుమన్,చిర్రా అశోక్,టి సరిత, స్వప్న,భవాని,స్వాతి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రేషన్ బియ్యం అందించిన బోనగిరి ఎల్లయ్య



రాయపర్తి ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కత్తి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య ఆదివారం మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు వారి కుటుంబానికి క్వింటా రేషన్ బియ్యాన్ని అందజేశారు మల్లయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గిరుక సురేష్ కత్తి ఉప్పలయ్య కత్తి సత్తయ్య మొర్రి రాజేందర్ చెనబోయినా యాకయ్య డాక్టర్ శ్రీను చిడిమిళ్ళ అశోక్ పెండిపోలు బిక్షపతి పిట్టల అన్వేష్ కత్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## మన గ్రోమోర్ సెంటర్ లో తనిఖీ



జేడీ మల్లంపల్లి, ఆగస్టు 31( మేజర్ న్యూస్ సూర్య )ఈరోజు మల్లంపల్లి మండలంలో రామచంద్రపురం సృజన ఫర్టిలైజర్స్ మరియు మన గ్రోమోర్ సెంటర్ మల్లంపల్లి లో టాస్క్ ఫోర్స్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు కలసి సంయుక్తంగా యూరియా అమ్మకాలపై తనిఖీ చేయడం జరిగింది. షాప్ ల వారీగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలు మరియు భూమి విస్తీర్ణం గురించి రైతులను ఎంక్వాయిరీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాస్కోఫోర్స్ సిఐ రమేష్, మండల వ్యవసాయ అధికారులు శైలజ, శ్రీధర్, కానిస్టేబుల్ నాగరాజు రైతులు భూక్య యాకూబ్, రాజేష్ , రమణారెడ్డి, సక్రు, చంద్రమౌళి రైతులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే

# పిఆర్టియు తెలంగాణ లక్ష్యం

టేకుమట్ల ఆగస్టు 31 మేజర్ న్యూస్ సూర్య: పి ఆర్ టి యు తెలంగాణ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం టేకుమట్ల మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ రాజేశ్వర చారి ఎన్నికల పరిశీలకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .నూతన అధ్యక్షులుగా ఆరే రాకేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెలిసోజు బుచ్చిరాములు ,జిల్లా మహిళా అధ్యక్షురాలిగా వరహాల విజయశ్రీ, జిల్లా గౌరవ అధ్యక్షులుగా వంగపల్లి సతీష కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కోన్నేటి దయాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పెద్ది రాకేష్ రెడ్డిరాష్ట్ర ఉపాధ్యక్షులుగా బిట్ల వేణు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా మహమ్మద్ రఫీ, చాగంటి ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులుగా మైదా మహేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అరే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ చాలా రోజుల నుంచి పెండింగ్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ముఖ్యంగా డిఏల ప్రకటన, పిఆర్సి అమలు, జీవో 317 సమస్యలు నెరవేర్చడం ,సిపిఎస్ రద్దు, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, బదిలీలు, అంతర్ జిల్లా బదిలీలు,స్పోజ్ బదిలీలు మొదలైన ప్రధాన సమస్యలను వెంటనే ప్రభుత్వం నెరవేర్చి ఉపాధ్యాయులకు అండగా నిలవాలని ఇటు పాఠశాలల, అటు విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతూ విద్యావ్యవస్థను గొప్పగా తీర్చిదిద్దాలని కోరారు . అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెలిసాజు బుచ్చిరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రధానమైన సమస్య అయిన జీవో 317 సమస్యలు వెంటనే నెరవేర్చాలని, అదేవిధంగా పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ,ప్రాథమిక పాఠశాలలకు 5 వేలఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పోస్టులను వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ



మండల భాద్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా కార్యవర్గానికి అవకాశం కల్పించిన పి ఆర్ టి యు తెలంగాణ గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి కి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుశ్రీ చెన్నయ్య ,శ్రీ రత్నకర రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హర్షన్న నాయకత్వంలో ఉపాధ్యాయుల సమస్యలను సాధించుటలో భూపాలపల్లి జిల్లా శాఖ రాజీలేని పోరాటంతో ,సమస్యల పరిష్కారం లో ముందుకు సాగుతుందని అన్నివేళలా ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## విఘ్నాలను తొలగించే వినాయకుడు



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 31 మేజర్ న్యూస (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లిలో గల నగరేశ్వర ఆలయంలో నగరేశ్వర ఆలయ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మంటపంలో ఆదివారం పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ గణేష్ మహరాజ్ ని పూజిస్తే సకల విఘ్నాలు తొలుగుతాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఆలయంలో గణపతిని ఏర్పాటు చేసి పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గణనాధున్ని కొలిచిన వారికి శుభాలు కలుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ బాద్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## గణపతి మండపాలలో కుంకుమ పూజ, అన్నదానం



చిట్యాల, ఆగస్టు 31 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద కుంకుమ పూజలు, అన్న దాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం ఐదో రోజు మండల కేంద్రంలోని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో గణనాధుల మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని మండల కేంద్రానికి చెందిన తాళ్ల రాజయ్య సరోజన దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు.



## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న లారీ ఇద్దరికి గాయాలు



వర్ధన్నపేట ఆగస్టు 31 (మేజర్ న్యూస్ సూర్య): ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకోని ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి అంబేద్కర్ సెంటర్లో ఆదివారం చోటు చేసుక ఉంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి మండల మహబూబ్నగర్ గ్రామానికి చెందిన దుడయ్య మరో వ్యక్తితో కలిసి వర్ధన్నపేట మండలంలోని రామవరం గ్రామానికి వెళుతుండగా ఖమ్మం నుండి వ రంగల్ వైపు వెళుతున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో దూడయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో వ్యక్తికి స్వల్ప గాయాలు కాగ ఇరువురిని స్థానికులు ఆటో సహాయంతో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గణేష్ మండపాల వద్ద నిబంధనలు తప్పనిసరి వర్ధన్నపేట ఎస్ఐ సాయి

వర్దన్నపేట ఆగస్టు 31 (మేజర్ న్యూస్ సూర్య): గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా మండపాల వద్ద నిబంధనలు తప్పనిసరి పాటించాలని ఆదివారం వర్ధన్నపేట ఎస్ఐ సాయిబాబు అన్నారు. చిన్నా. పెద్ద అనే తేడా లేక కండా అంతా కలిసికట్టుగా జరుపుకునే ఈ పండుగ అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని సంతోషంగా జరుపుకునే గణపతి నవరాత్రులతో ఎలాంటి ఆపశ్రుతి దొర్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో నవరాత్రులు సజావుగా జరిగేందుకు శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకోని గణేష్ ఉత్సవ కమిటీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్ఐఐ సాయిబాబు పలు సూచనలు చేశారు. గణేష్ మండపాలను ఇ రుకైన వీధుల్లో ఏర్పాటు చేయరాదు అన్నారు. మండనాల వద్ద మధ్యం సేవించడం జూదం ఆడడం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవదన్నారు. మండపం వద్ద కనీసం ముగ్గురు వలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని ప్రతి రోజు వలంటీర్ల పేర్లను నమోదు చేసి సంతకం తీసుకోవాలన్నారు. మండపంలోకి ఎలాంటి మండే పదార్థాలు లేదా పటాకులు ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా వీడియో కెమెరాలు, సిసిటీవిలు ఎర్పాటు చేసుకోవాలని సూచించారు. సౌండ్ బాక్సను స్థానిక డిఎస్పీ అనుమతి లేకుండా ఉపయోగించరాదు. మండపం వద్ద ఒక బాక్స్ టైపు స్పీకర్ మండవ ప్రాంగణంలో మాత్రమే ఇన్స్టాల్ చేయబడాలి. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల మధ్య లౌడ్స్పకర్లు, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్లను ఉపయెగించకుండదు. మండపాల వద్ద ఎలాంటి అసభ్యకరమైన పాటలు, ప్రకటనలు చేయకుండా భక్తి పాటలను, మాత్రమే ప్లే చేయాలి. ఏదైన సమాచారం కోసం డయల్ 100 లేదా స్థానిక పోలీసును సంప్రదించాలని ఎస్ఐ సాయిబాబు కోరారు.